నవతెలంగాణ 1
వరంగల్
బుధవారం | జనవరి 03, 2024 | www.navatelangana.com

నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం : సీఎండి వరుణ్‌రెడ్డి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే ఉద్యోగుల లక్ష్యం అని ఎన్పీడిసిఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సిఎండి) కర్నాటి వరుణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం సిఎండిని కంపెనీ డైరెక్టర్లు కలిసి పుష్పగుచ్ఛమందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డైరెక్టర్లు బి.వెంకటేశ్వర్‌రావు, పి.గణపతి, పి.సంధ్యారాణి, పి.మోహన్‌రెడ్డి, ఇన్‌ఛార్జి డైరెక్టర్ వి. తిరుపతిరెడ్డి, సివిఓటి.జనార్ధన్ సిఎండిని కలిసిన వారిలో వున్నారు. ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ సంస్థ పురోగతిలో, అభివృద్ధిలో ప్రతి ఉద్యోగి భాగస్వామి కావాలని కోరారు. కంపెనీ ఆర్థికంగా పరిపుష్టిగా వుండాలంటూ అందరూ కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా కంపెనీ సిజీఎంలు, జిఎంలు, ఉద్యోగ సంఘాల నేతలు సిఎండిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

సదరం శిబిరాల షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లాలోని అన్ని మండలాలు మూడు మున్సిపాలిటీలకు చెంది ఉన్న దివ్యాంగులకు నిర్దేశించిన సదరం శిబిరం, ఎంజీఎంలో జరుగు సదరం శిబిరం షెడ్యూల్ విడుదల చేసినట్లు గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సంపత్‌రావు పేర్కొన్నారు. మానసిక వికలాంగుల విభాగమునకు సంబంధించి ఈనెల 9, మూగ చెవిటికి సంబంధించి 12న, శారీరక ఆర్థో విభాగమునకు 23, 24, 25 తేదీల్లో, కంటి పరీక్షకు సంబంధించిన క్యాంపు ఈనెల 29, 30 తేదీల్లో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారంపై తేదీల్లో ఎంజీఎం హాస్పిటల్ లో ప్రాంతీయ నేత్ర వైద్యశాల నందు సదరం క్యాంపులు నిర్వహించబడును పైన తెలిపిన వికలాంగత్వ రకాలకు చెందిన దివ్యాంగులు తప్పనిసరిగా దగ్గరలో గల మీసేవ కేంద్రంలో అందుకు సంబంధించిన రుసుం చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు.

మీ సేవలో ఈనెల 3వ తేదీ నుండి 3 గంటల నుండి వరంగల్ జిల్లా సదరమ్స్ అందుబాటులో ఉంటాయని మీ సేవలో స్లాట్ బుక్ చేసుకుని దివ్యాంగుల అందరూ వారికి నిర్దేశించిన తేదీల్లో తప్పకుండా వికలాంగత్వం రిపోర్టులను అనగా డాక్టర్ రిపోర్టర్ ఎక్స్‌రే రిపోర్ట్ అయితే వారికి సంబంధించిన బైరాటెస్ట్ రిపోర్ట్ ఆధార్‌కార్డ్ పాస్‌ఫొటోతో సదరం క్యాంపునకు హాజరు కావాలన్నారు.

వరంగల్ పార్లమెంటు బరిలో 'హెచ్చు'

- పార్టీ నిర్ణయమే శిరోధార్యం : హెచ్చు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి




పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వరంగల్ పార్లమెంటు నియోజక వర్గం కాంగ్రెస్ టికెట్ కోసం ఆశావహులు తీవ్రంగా పోటీపడుతున్నారు. తాజాగా మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురుకు చెందిన మాజీ జడ్పీటిసి సభ్యులు హెచ్చు వెంకటేశ్వర్లు పేరు తెరపైకి వచ్చింది. 'మాదిగ' సామాజిక వర్గానికి చెందిన వెంకటేశ్వర్లు కాంగ్రెస్ కుటుంబం నుండి రాజకీయాల్లోకి వచ్చారు. 'హెచ్చు' తండ్రి మల్లయ్య నెల్లికుదురు సర్పంచ్‌గా పనిచేశారు. వెంకటేశ్వర్లు న్యాయశాస్త్రంలో పట్టభద్రులు. 1997లో ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్‌లో పనిచేశారు. 1998లో నెల్లికుదురు మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1999లో డిసిసి కార్యదర్శిగా పనిచేశారు. 1999, 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశారు. 2001లో నెల్లికుదురు ఉపసర్పంచ్‌గా పనిచేశారు. 2006లో నెల్లికుదురు మండలంలో జెడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. 2008లో డిసిసి ఎస్సీ సెల్ ఛైర్మన్‌గా పనిచేశారు. 2009 శాసనసభ ఎన్నికల్లో వర్ధన్నపేట (ఎస్సీ) నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్‌నాశించారు. నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హామీ వున్నప్పటికీ స్థానిక నేతల తోడ్పాటు లేక నాడు టికెట్ చేజారింది. నాటి నుండి నేటి వరకు టిపిసిసిలో వివిధ రకాల పదవులను చేపట్టి కాంగ్రెస్ పార్టీ నేతల గెలుపు కోసం 'హెచ్చు' కృషి చేశారు. 2016లో మహబూబాబాద్ డిసిసి ఎస్సీ సెల్ ఛైర్మన్‌గా పనిచేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోవున్నా ప్రతిపక్షంలో వున్నా పార్టీలోనే విధేయతతో కొనసాగుతూ వచ్చారు.

పార్టీ నిర్ణయమే శిరోధార్యం : హెచ్చు వెంకటేశ్వర్లు

కాంగ్రెస్ పార్టీలో గత 26 ఏళ్లుగా విధేయతతో కొనసాగుతున్నా. ఏ ఎన్నికల్లోనైనా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశాను. 2006లో నెల్లికుదురు జడ్పీటిసిగా ఎన్నికయ్యాక, 2009 శాసనసభ ఎన్నికల్లో వర్ధన్నపేట (ఎస్సీ) నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్ విషయంలో నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని కలవడం జరిగింది. వైఎస్ హామి ఇచ్చినా, స్థానిక నేతల మద్దతు కొరవడడంతో టికెట్ దక్కలేదు. నిరాశపడొద్దు.. నీకు మంచి భవిష్యత్తు వుందని నాడు వైఎస్ అన్న వ్యాఖ్యలు ఎంతో భరోసానిచ్చింది. తాజా శాసనసభ ఎన్నికల్లో మహబూబాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్ గెలుపు కోసం కృషి చేశా.. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం (ఎస్సీ) నుండి కాంగ్రెస్ టికెట్‌నాశిస్తున్నా.. ఈ విషయంలో పార్టీ నిర్ణయమే శిరోధార్యం.

పథకాల అమలుపై అపోహలు వద్దు : రేవూరి


నవతెలంగాణ-గీసుకొండ



గతంలో రైతుబంధు, ఆసరా పింఛన్లు పొందుతున్న వారు ఎలాంటి అపోహలకు లోను కావద్దని అందరికీ అందుతాయని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని మరియాపురం, కొమ్మాల గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యేకు స్థానిక సర్పంచులు,కాంగ్రెస్ కార్యకర్తలు పుష్పగుచ్చాలతో ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో రేవూరి మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలకు కావాల్సిన దరఖాస్తులు ప్రజలందరికీ అందుబాటులో ఉంటాయని ఎవరు ఆందోళన చెందవద్దన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు క్రమక్రమంగా అమలు జరుగుతుందని అన్నారు. గత పాలకుల పరిపాలన లోపాలతో ధనిక రాష్ట్రంగా తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత బీఆర్ఎస్‌కే చెందుతుందని ఎద్దేవాచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీమాగాని సౌజన్య, ఎంపీడీవో వీరేశం, మరియాపురం సర్పంచ్ అల్లం బాల్‌రెడ్డి, చాడ కొమురారెడ్డి, నాయకులు కొమ్ము శ్రీకాంత్ ఉపసర్పంచ్ చిరంజీవి, మాజీ ఎంపిటిసి మంజుల రాజు, తిరుమల రెడ్డి దిలీప్ రెడ్డి, పులిచేరు సరోజన, గ్రామ పార్టీ అధ్యక్షుడు పి.జోజిరెడ్డి, కార్యదర్శి కె.మోహన్‌రావు, శివప్రసాద్, ఏఈలు సుధాకర్, సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం నోటీసు

నవతెలంగాణ-నర్సంపేట



నర్సంపేట మున్సిపాలిటీ చైర్‌పర్సన్ గుంటి రజనీపై బీఆర్ఎస్ కౌన్సిలర్‌లు అవిశ్వాస నోటీసును అందజేశారు. మంగళవారం జిల్లాకలెక్టర్ కార్యాలయంలో అధికారికి ఇచ్చిన నోటీసులో చైర్‌పర్సన్ రజనీ విశ్వాసం కోల్పోయారని పేర్కొన్నారు.ఒంటెద్దు పోకడల వల్ల ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొన్నారని అందుచేత తాము అవిశ్వాసం తీర్మాణం చేయదల్చుకున్నామని తెలిపారు.

ఈ అవిశ్వాసం నోటీసు ఇచ్చిన వారిలో కౌన్సిలర్‌లు దేవోజు తిరుమల, జుర్రు రాజు, నూనవత్ కవిత, శీలం రాంబాబు, రామసహాయం శ్రీదేవి, మునిముల రాజు, గందె రజిత, నాగిశెట్టి పద్మ, గడ్డమీద సునిత, వేల్పుకొండ పద్మ, బానాల ఇందిర ఉన్నారు.

ఎర్రబెల్లి స్వర్ణను కలిసిన పాస్టర్లు

నవతెలంగాణ-కాశిబుగ్గ



గ్రేటర్ వరంగల్-14వ డివిజన్‌కు చెందిన పాస్టర్ల సంఘం నూతన కమిటీ సభ్యులు మంగళవారం టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కో-ఆర్డినేటర్ అడుప మహేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణవరద రాజేశ్వరరావు దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా పాస్టర్ల సంఘం ప్రతినిధులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని స్వర్ణను కోరగా అందుకు ఆమె సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో పాస్టర్ల సంఘం కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు షడ్రక్, దేవయ్య, ఉపాధ్యక్షుడు శేఖర్, ప్రతినిధులు కిరణ్, జోసెఫ్, థామస్, అనిల్, గబ్రిల్, ఇస్రాయిల్, ముఖేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొట్టుకున్న కేసులో ఇరువర్గాలపై కేసు నమోదు

నవతెలంగాణ-చెన్నారావుపేట

పాతకక్షలను దృష్టిలో పెట్టుకొని కొట్టుకున్న కేసులో ఇరు వర్గాలపై కేసు నమోదు చేసినట్లు చెన్నారావుపేట ఎస్సై పస్తం శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. డిసెంబర్31 ఆదివారం రాత్రి లింగగిరికి చెందిన పులి రమేష్ అతని కుటుంబ సభ్యులు ఒక వర్గంగా, గట్టు విష్ణు, బండారి నవీన్ తోపాటు వారి మిత్రులు కలిసి మరో వర్గంగా ఏర్పడి తగదా పడి కొట్టుకున్నారన్నారు. దీంతో పులి రమేష్, గట్టు విష్ణు, బండారి నవీన్‌లకు గాయాలయ్యాయన్నారు. పులి రమేష్, గట్టు విష్ణు తండ్రి శ్రీనివాస్‌ల ఇరువురి ఫిర్యాదు మేరకు రెండువర్గాలకు చెందిన మొత్తం ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

ప్రజా పాలన కార్యక్రమాన్ని అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పీ ప్రావిణ్య పేర్కొన్నారు. మంగళవారం వరంగల్ నగరంలోని 24 వ డివిజన్ ఎల్లం బజార్ కమ్యూనిటీ హల్‌లో, 25వ డివిజన్ చార్‌బౌలి వాటర్ ట్యాంక్ అభయహస్తం స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ సందర్శించి దరకాస్తూ ఫారాల స్వీకరణ తీరును పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 44 బృందాల ద్వారా అభయ హస్తం 6 గ్యారెంటీల దరఖాస్తులను గత డిసెంబర్ 28 నుండి ఈ నెల 6 వరకు ఉదయం 8 నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుండి 6 గంటల వరకు స్వీకరిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు లక్షకు పైగా దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా సూచించిన వివిధ ప్రాంతాల్లో కౌంటర్ లను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతున్నదని ఒక కుటుంబానికి సంబంధించి కామన్ దరఖాస్తు అందజేయాలని, దరఖాస్తు అందజేసేక్రమంలో యజమాని ఆధార్‌కార్డ్, రేషన్‌కార్డు నకలు పత్రాలు జతచేయాలని, రేషన్‌కార్డు లేనివారు ఆధార్ జిరాక్స్ పత్రం ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చునని, ప్రభుత్వం అందజేసిన దరఖాస్తు ద్వారా కాకుండా జిరాక్స్ తీసుకున్న దరఖాస్తుతో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తు స్వీకరణ కేంద్రాల్లో మహిళలు, పీ డబ్ల్యు డీ వృద్ధులకు ప్రత్యేక కౌంటర్‌లతో పాటు సాధారణ దరఖాస్తు స్వీకరణ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. సందేహాలను నివృత్తి, దరఖాస్తులు పూరించుటకు సహకార నిమిత్తం హెల్ప్ డెస్క్‌లను కూడా ఏర్పాటు చేశామన్నారు.సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారందరికీ లబ్ది చేకూర్చేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన సభలలో ప్రజల అందించే అన్నిరకాల దరఖాస్తులను స్వీకరించాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు తేజస్విని రామ, బస్వరాజు శిరీష, ఆర్డీఓ వాసుచంద్ర, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, నోడల్ అధికారులు నరసింహమూర్తి, బషీర్, సుష్మ, వార్డ్ అధికారులు హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త ప్రణాళికలతో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

2024 నూతన సంవత్సరంలో సరికొత్త ప్రణాళికలతో జిల్లాను ప్రథమస్థానంలో నిలిపేందుకు అధికారులు కలసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో రెవిన్యూ డివిజనల్ అధికారి వాసుచంద్ర, ఏవో శ్రీకాంత్, జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, డీపీఆర్ఓ ఆయుబ్‌అలీ, బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పలత, బీడబ్ల్యుఓ శారద, ఎస్సీ వెల్ఫేర్ అధికారి భాగ్యలక్ష్మి, డీపీఓ కల్పన, ఎల్డీఎం రాజ్ సంబంధిత కలెక్టరేట్ సూపరింటెండెంట్ సంబంధిత జిల్లా అధికారులు టీఎన్జీవోస్ నాయకులు కలెక్టరేట్ రెవిన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది కలెక్టర్ ప్రావీణ్యకు పూలబొకేలు అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలు కలెక్టరేట్ కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది సమక్షంలో జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేసి 2024 నూతన సంవత్సరాన్ని ఆనందంగా జరుపుకున్నారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులందరూ నూతన ఉత్సాహంతో నూతన సంవత్సరంలో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

అనంతరం కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు టీఎన్జీవోస్ నేతలు తెలుపగా కలెక్టర్ కార్యాలయంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ టీఎన్జీవోస్ యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, ఆర్డీవో వాసుచంద్ర, ఏవో శ్రీకాంత్, సహాధ్యక్షులు హేమా నాయక్ సహాయ కార్యదర్శులు దుర్గారావు,సిటీ యూనిట్ అధ్యక్షులు రాజు, కార్యదర్శి మధు చంద్ర, ఎంజీఎం యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకే ఆరు గ్యారెంటీ పథకాలు

- 'ప్రజా పాలన'లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నవతెలంగాణ-నర్సంపేట

ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని లక్నెపెల్లి, మగ్దుంపురం, దాసరిపల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారెంటీల పథకాల ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా మాట్లాడారు.రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు.కిందటి ప్రభుత్వం ఇచ్చిన హామీలను పదేండ్లలో ఏమాత్రం అమలు చేయలేదన్నారు. రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా చేసిందని సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై శ్వేత పత్రం విడుదల చేశారన్నారు. సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్‌తో ఇందిరమ్మ పాలనలో సాధ్యమని ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ప్రజలు ఆశీర్వదించారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు మహిళలకు ఉచిత బస్సుప్రయాణ సౌకర్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10లక్షల వరకు వైద్య బీమా కల్పించిందన్నారు. మహాలక్ష్మీ పథకం కింద 18 నుంచి 56 ఏళ్లలోపు ప్రతి మహిళకు రూ.2,500లు, రైతు భరోసాతో రూ.15వేలు, రైతుకూలీలకు రూ.12వేలు, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఇందుకోసం అర్హులైన వారందరూ ధరఖాస్తు అందించాలన్నారు. అధికారులు ధరఖాస్తులను స్వీకరించి ప్రభుత్వానికి నివేదించాలని సూచించారు. అనంతరం మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోతె కలమ్మ, సర్పంచ్ గొడిశాల రాంబాబు, ఎంపీటీసీ రజిత, ఉప సర్పంచ్ పరాచకపు శ్యామ్, ఎంపీవో సునిల్ కుమార్, కత్తి కిరణ్, మగ్ధుపురం సర్పంచ్ పెండ్యాల జ్యోతి, ఎంపీటీసీ చీకటి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి : అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఫలాలు అందేలా చూస్తామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మల్లంపల్లి, గొల్లపల్లి, మద్రిపల్లి, పొనకల్, తొగర్రాయి, దుగ్గొండి గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. తొగర్రాయి గ్రామసభ లో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకతీతంగా ఆరు గ్యారంటీల పథకాలను అమలుచేస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ కాట్ల కోమలభద్రయ్య, తహసిల్దార్ రవిచంద్ర రెడ్డి, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, ఎంపీవో శ్రీధర్‌గౌడ్, ఏఓ సిహెచ్ దయాకర్, సర్పంచులు, ఎంపీటీసీలు ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఆదర్శ మండలంగా నిలపాలి : ఎంపీపీ

నవతెలంగాణ-ఖానాపురం



నూతన సంవత్సరంలో ఖానాపురం మండలాన్ని జిల్లాలో అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలిపి ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బందితోకలిసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్‌కట్ చేసి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో తమ బాధ్యతలకు నూతన ఉత్సాహంతో నిర్వర్తించి, మండల ప్రజలకు తమ సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామసహాయం ఉమారాణి ఉపేందర్‌రెడ్డి, రాగంపేట సర్పంచ్ భాష బోయిన ఐలయ్య ఎంపీడీవో సుమనవాని, పర్యవేక్షకులు వెంకటేశ్వర రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ పథ్వీరాజ్, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, ఆఫీస్ సబార్డినేట్స్ చంద్రశేఖర్, రమేష్, సుజాత, కంప్యూటర్ ఆపరేటర్ గుణ శ్రీ, తదితర ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

లబ్దిదారులకు దరఖాస్తుల పంపిణీ

నవతెలంగాణ-వరంగల్



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 22 వ డివిజన్‌లో కార్పొరేటర్ బస్వరాజు కుమార స్వామి అధ్యక్షతన లబ్దిదారులకు సంక్షేమ పథకాల దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ప్రకటించినటువంటి ఆరు సంక్షేమ పథకాలు అమలు చేసేందుకై ప్రజా పాలన కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ వసీం,స్పెషల్ ఆఫీసర్ నర్సింహ మూర్తి, ఈఈ, శ్రీనివాస్, ఏఈ సతీష్, రమాదేవి,స్వరూప, అంగన్వాడీ అరుణ,అర్పిలు శేమిం,రజిత, మధులతలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని ఎల్లయగూడెంకు చెందిన కాంగ్రెస్ నాయకులు బాషబోయిన ఉపేందర్ శనివారం మృతిచెందగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్‌నాయక్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు జినుకుల కనకమల్లు, నర్సు నాయక్, ఎంపీటీసీ రమ భాయి మైబుసింగ్ రాథోడ్, నాయకులు మంచాల సదయ్య, నన్నెబోయిన రమేష్‌యాదవ్, వెంకన్న, రూపిక శ్రవణ్ కుమార్,చిప్ప ఈశ్వర్, భాష బోయిన బిక్షపతి, రమేష్ తదితరులు ఉన్నారు.

విద్యుదాఘాతంతో వృద్ధురాలికి గాయాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని చౌటపల్లికి చెందిన వద్దురాలు పంతంగి నరసమ్మ కు మంగళవారం విద్యుదాఘాతంతో తీవ్ర గాయాలయ్యాయి. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంట్లో కరెంటు వైర్లు పేలిపోవడంతో ఆ సమయంలో ఆమె ఇంట్లోనే ఉండటం తో గాయాలు అయ్యాయి.అలాగే ఇంట్లో వున్న విద్యుత్ వైర్లు, పరికరాలుపూర్తిగా కాలిపోయాయి. బాధితురాలిని స్థానికులు వెంటనే ఎంజిఎంకు తరలించినట్లు తెలిపారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-వరంగల్

2023-24 విద్యా సంవత్సరమునకు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనవులకు సంబంధించి జిల్లాలోని బీసీ, ఈబీసీ విద్యార్థుల అర్హతలను బట్టి పోస్ట్‌మెట్రిక్ కోర్సులో చదువుతున్న ఫ్రెష్, రెన్యువల్ అర్హత కలిగిన విద్యార్థులు తమ వివరాలు ఈ పాస్ వెబ్సైట్ నందు ఉపకార వేతనాల మంజూరు నిమిత్తం నమోదు చేసుకోనుటకు 31మార్చ్ 2024 దాకా అవకాశం కల్పించినట్లు జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి పుష్పలత తెలిపారు. సంబంధిత కళాశాలలో ప్రధాన ఆచార్యులు, యాజమాన్యం మీ విద్యా సంస్థల్లో చదువుతున్న అర్హత కలిగిన ఫ్రెష్, రెన్యువల్ విద్యార్థిని విద్యార్థుల వివరాలు ఈ పాస్ వెబ్సైట్ నందు సత్వరమే నమోదు చేసుకోవాలని, అర్హత కలిగిన ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఈపాస్ వెబ్సైట్ నందు నమోదు చేయించే పూర్తి బాధ్యత సంబంధిత కళాశాలల ప్రధాన చార్యులు యాజ మాన్యం దే, అర్హత కలిగిన ప్రతి విద్యార్థినీ, విద్యార్థులు 2023-24 విద్యా సంవత్సరానికి గాను పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్షిప్ కొరకు ఈ పాస్ వెబ్సైట్ https://telanganaepass.cgg.gov.in నమో దు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివద్ధి శాఖ అధికారిని ఏ పుష్పలత తెలిపారు.

2023 24 సంవత్సరానికి నమోదు చేసిన అర్హత కలిగిన బీసీ ఈ, బీసీ విద్యార్థిని విద్యార్థుల అన్ని పత్రాలు జతపరచిన కాపీలు ట్రేడింగ్ రూపంలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల ప్రధాన చార్యులు యాజమాన్యం వెంటనే జిల్లా బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయం వరంగల్ జిల్లా కార్యాలయంలో ఉపకార వేతనము మంజూరు కోసం సమర్పించాలని పేర్కొన్నారు.

యధేచ్ఛగా ఎస్ఆర్ఎస్పీ కెనాల్ స్థలాల కబ్జా

- కెనాల్ స్థలాలలో మట్టి నింపుతూ ఇళ్లు, వ్యాపార అడ్డాల నిర్మాణం
- చోద్యం చూస్తున్న ఇరిగేషన్ అధికారులు








నవతెలంగాణ-మట్టెవాడ

ములుగు రోడ్డు నుండి దేశాయిపేటకు వెళ్ళే కాకతీయ కెనాల్‌కు ఇరువైపుల స్థలాలు అడ్డా కేంద్రాలకు నిలయంగా మారాయి. ఒకరిని చూసి ఒకరు స్ఫూర్తి పొందుతున్నారనే విధంగా కెనాల్‌కు చెందిన స్థలాలను యధేచ్ఛగా ఆక్రమించుకుంటున్నారు. అందరూ చూస్తుండగానే కెనాల్‌కు చెందిన స్థలాలలో పాత ఇళ్లను కూల్చివేసిన మట్టితోనింపేసి వ్యాపార కేంద్రాలకు అడ్డాలను తయారు చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఇరిగేషన్ అధికారులు స్పందించకపోవడంలో అంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ములుగు రోడ్డు నుండి డిఎంహెచ్ఓ ఆఫీస్ వరకు ప్రధాన కెనాల్ ఆనుకొనిఉన్న కెనాల్‌కు చెందిన రహదారిపై రేకుల షెడ్లులు వేసుకొని, ఆఫీసులు నిర్మించుకొని వారి వారి వ్యాపారాలను కొనసాగిస్తున్నారంటే అధికారుల అండదండలు ఏ విధంగా ఉన్నాయో అర్థం అవుతుంది. కెనాల్‌కు చెందిన ఈ స్థలాలలో మొదట్లో ఇసుక లారీలు అడ్డాలకు నిలయంగా ఉండగా ఆ అడ్డలను ఆదర్శంగా తీసుకున్నారెమో కానీఆ పక్కనే విగ్రహాల తయారీ, భారీక్రేన్లఅడ్డలు, తయారయ్యాయి. సెకండ్ డాక్టర్స్ కాలనీ దాటాక కెనాల్ రహదారి మీదుగా మట్టి డంపులు కుప్పలుగా పోసుకొని గృహ నిర్మాణదారులు అడిగిన వెంటనే కుప్పలుగా ఉన్న మట్టిని జెసిబిలతో టిప్పర్లలో తరలిస్తూ వ్యాపారం నిర్వహిస్తున్నారు.

ఇలా కెనాల్‌కు చెందిన స్థలాల్లో వాణిజ్య కేంద్రాలను ఏర్పాటు చేసుకొని యధేచ్ఛగా లావాదేవీలు కొనసాగిస్తున్నారు. కెనాల్ కు ఒకవైపు వాణిజ్య కేంద్రాలను తయారు చేస్తుండగా మేమేం తక్కువ తినలేదంటూ ఫిల్టర్ బెడ్‌వైపు కెనాల్ స్థలాల్లో గృహ నిర్మాణాల తయారీ కోసం మెటీరియల్ సప్లైఅడ్డ తయారైంది. అది చాలదన్నట్లుగా ఆ పక్కనే నివసిస్తున్న కొందరు వ్యక్తులు ట్రాన్స్‌పోర్టు వాహనాల పార్కింగ్ కోసం మేం వాడుకుంటే తప్పేంటని కాకతీయ ప్రధాన కాలువ స్థలాల్లో మట్టితో నింపుతూ అడ్డాలు తయారు చేస్తున్నారు. అడిగిన వారిని బెదిరిస్తూ అందరి అడ్డాలు తొలగిస్తే మేము వెళ్ళిపోతామని లేదంటే ఇలాగే ఉంటామని, ఎవరికైనా చెప్పుకోండని ధైర్యంగా చెబుతున్నారంటే కబ్జాదారుల బరితెగింపు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇది ఇలాగే కొనసాగితే కాకతీయ కెనాల్ కు చెందిన సెంటు భూమికూడా ఉండదని ఇలా భారీవాహనాలు కెనాలు వెంబడి వెళ్తుంటే కెనాల్ దెబ్బతినే అవకాశం ఉంటుందని అధికారులు స్పందించి అక్రమంగా ఉన్న అడ్డాలను తొలగించాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. అడ్డాలను తొలగించడంలో ఇరిగేషన్ అధికారులు ఎలా స్పందిస్తారనేది వేచి చూడాల్సిందే.

ఎస్సీ సంక్షేమ వసతిగృహం ప్రహారి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండలోని రైల్వేస్టేషన్ సమీపంలోని ఎస్సీ హాస్టల్ ప్రహరీగోడను అక్రమంగా కూల్చివేసి, చెట్లను నరికి అక్రమంగా కందకం తవ్వకాలు జరిపిన వారిపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ రాజ్ కుమార్ వినతి పత్రం ఇచ్చారు. తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కన్వీనర్ ఈదునూరి యాకయ్య, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎస్సి హాస్టల్ ప్రహరీ గోడను చల్లా గోదాముల యజమాన్యంఅక్రమంగా జేసిబి తో కూల్చి చెట్లను నరికి స్థలాన్ని ఆక్రమించడంలో భాగంగా కందకం తీసి తనకు అనుకూలంగా నిర్మాణం చేపడుతున్నరన్నారు. హాస్టల్ కు సంబంధించిన వసతి గృహం స్థలాన్ని ఆక్రమించుకుని అక్రమ నిర్మాణం చేపడుతున్న వారిపై ఎస్సి, ఎస్టీఅట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి ప్రభుత్వ దళితుల ఆస్తులు ధ్వంసం చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని వసతిగృహం స్థలాన్ని రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు జంజల యాకయ్య, కందిక వెంకటయ్య, ఈదునూరి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వరంగల్
హనుమకొండ
బుధవారం | జనవరి 03, 2024 | www.navatelangana.com

ఎన్‌పీడీసీఎల్ సీఎండీని కలిసిన సీఐటీయూ నాయకులు



నవతెలంగాణ-శాయంపేట

టీఎస్ ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డిని, డైరెక్టర్లు వెంకటేశ్వరరావు, తిరుపతిరెడ్డిలను మంగళవారం సిఐటియు నాయకులు నూతన సంవత్స రాన్ని పురస్కరించుకుని మర్యాదపూర్వ కంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జీ.ప్రభాకర్‌రెడ్డి, ప్రసాద్, శ్రీనివాస్, కార్మికుల పక్షాన అక్కినపల్లి అరుణ్ కుమార్, బూర వరుణ్ గౌడ్, అబ్బోజు పూర్ణచారి, ప్రవీణ్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీపీ



నవతెలంగాణ-దామెర

ప్రభుత్వం కల్పిస్తున్న అభయహస్తం ఐదు గ్యారంటీలను అర్హులైన పేద ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కాగితాల శంకర్ అన్నారు. మంగళవారం మండలంలోని పులుకుర్తి గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన ప్రజాపాలన గ్రామసభను కొనసాగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ గా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవి లత .ఎంపీడీవో వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఎంపీడీవో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పేద ప్రజలందరూ ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అభయ హస్తం 5 గ్యారెంటీల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, సర్పంచ్ గోవిందు అశోక్, ఏపీఎం ఝాన్సీ, ఉపసర్పంచ్ రాజేందర్, ఏవో శ్రీనివాస్, ఆశ వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి





నవతెలంగాణ-కాజీపేట/ఎన్‌జీవోస్ కాలనీ

అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని 47వ డివిజన్ పరిధిలోని డీజిల్‌కాలనీలో, 48వ డివిజన్ దర్గా బస్తీ దావఖానలో ప్రజా పాలన కార్యక్రమం మంగళవారం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్‌బాషాలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రజలకు మహాలక్ష్మి, రైతుభరోసా, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలతో ఆరు గ్యారంటీలను అధికారంలోనికి వచ్చిన తరువాత అమలుచేస్తామని హామీ ఇచ్చామని పేర్కొన్నారు. ప్రజాఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తప్పకుండా అమలు చేస్తామన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తామన్నారు.

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్లో ప్రభుత్వ పథకాలను అందించేందుకు ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించేందుకు కౌంటర్లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రతి డివిజన్ లోని ప్రజలకు దరఖాస్తుపత్రాలు అందుతాయని, ఎవరు ఆందోళన చెందనవసరం లేదన్నారు. ప్రజా సంక్షేమలక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాజీపేట తహశీల్దార్ బావుసింగ్, స్థానిక కార్పొరేటర్ సర్ తాజ్ బేగం, కార్పొరేటర్లు జక్కుల రవీందర్‌యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి, సంకు నర్సింగరావు, మాజీ కార్పొరేటర్‌లు గుంటికుమార్, అబూబక్కర్ నాయకులు మహమ్మద్ అంకుష్, డివిజన్ అధ్యక్షులు షేక్ అజ్గర్, సింగారపు రవిప్రసాద్, సీనియర్ నాయకులు ఇప్ప శ్రీకాంత్, నిరం జన్, క్రాంతి, భరత్, తౌటిరెడ్డి రవీందర్‌రెడ్డి, ఎస్.కెఅమర్, హరి, తౌటిరెడ్డి రవీందర్‌రెడ్డి,మట్టేడ కుమార్, రవినాయక్ పాల్గొన్నారు.

ఐనవోలు : అర్హతల ప్రతీ కుటుంబం నుండి దరఖాస్తులు స్వీకరించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండ లంలోని నందనంలో అభయహస్తం గ్యారంటీ పథ కాల దరఖాస్తులను ఎమ్మెల్యే స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేద న్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ గజ్జెల శ్రీరా ములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అభిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు సమ్మెట మహేష్ గౌడ్, స్థానిక సర్పంచ్ యాద గిరి, ఎంపిటిసి, తదితర స్థానిక ప్రజా ప్రతినిధులు అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

సమసమాజ స్థాపనకు కృషి చేసిన ఏబీ.బర్ధన్ : సీపీఐ



నవతెలంగాణ-హన్మకొండ

భారత స్వాతంత్ర్య ఉద్యమంలో సమ సమాజ స్థాపన కోసం సమసమాజ స్థాపన కోసం కృషి చేసిన మహానుభావుడు ఏబీ.బర్ధన్ అని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. మంగళవారం హన్మకొండ సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏబీ.బర్ధన్ 8వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కు పూలమాలలు వేసి సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. భారత స్వాతంత్రోద్యమంలో సమసమాజ స్థాపన కోసం కులమతత్వానికి వ్యతిరేకంగా శాంతి కోసం భారతదేశవ్యాప్తంగా కృషి చేసిన మహానుభావులలో ఏబీ.బర్ధన్ ఒకరని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలపై ఉపాధి అవకాశాల కోసం. ప్రభుత్వ రంగ సంస్థల స్థాపన కోసం. విద్య, వైద్యం కూడు గూడు అందరికీ అందాలని కార్మికుల హక్కుల సాధన కోసం రాజు లేని పోరాటం చేసిన ఘనత ఏబీ భర్ధన్‌దని కొనియాడారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా అనేక సంవత్సరాలుగా కృషిచేసి ప్రజలు ఎదుర్కొంటున్న దైనందిన సమస్యలను, రైతులు, వ్యవసాయ కూలీలకోసం, కార్మికుల సమస్యలపై నిరంతరం ఉద్యమించిన మహానేత అని ఆయన లేని లోటు తీర్చలేమన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రజలను చైతన్యపరుస్తూ సమసమాజ స్థాపనకోసం ముందుకు సాగాలని బిక్షపతి తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహా య కార్యదర్శి తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర కౌన్సిల్ స భ్యులు ఆదరి శ్రీనివాస్, మాలోత్ శంకర్‌నాయక్, ఉట్కూరి ప్రణీత్‌గౌడ్, రమేష్, దేవా, వేల్పుల చరణ్, రాజేందర్, హరికృష్ణ, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

6న బ్రహ్మకుమారి సంస్థ స్వర్ణోత్సవాలు

నవతెలంగాణ-హన్మకొండ

ఈనెల 6న హనుమకొండ హంటర్ రోడ్‌లోని డికన్వెన్షన్ హాల్‌లో ప్రజాపిత బ్రహ్మకుమారి సంస్థ తమ ఆధ్యాత్మిక సేవలను ఆరంభించి 50 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతాయని ఈ వేడుకలకు నగర ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని బ్రహ్మకుమారి సంస్థ నిర్వాహకులు తెలిపారు. మంగళవారం వారు వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 1973 నుండి 2023 వరకు 50 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలను చేస్తూ బ్రహ్మకుమారి సవిత నేతృత్వంలో రెండు తెలుగు రాష్ట్రాలలో 66 శాఖలతో 130 మంది అంకితభావంతో సేవ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బ్రహ్మకుమారి నిర్వాహకులు సునీత, రష్మీ, కష్ణమూర్తి ,శ్యామ్ ,బుచ్చయ్య రాధాకష్ణ, శివానందం, వెంకటరమణ, వి ధుమాలి తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



నవతెలంగాణ-ఆత్మకూరు

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ అన్నా రు. మంగళవారం మండలంలోని కటాక్షపూర్‌లో ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారంటీలపై గ్రామసభ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానిక ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ పాల్గొని ప్రభుత్వం అందించే ఈ గ్యారెంటీ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అర్హులైన గ్రామ ప్రజలందరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మచ్చిక యాదగిరిగౌడ్, తహశీల్దార్ సురేష్ కుమార్, ఎంపీఓ చేతన్ కుమార్, ఏఈఓ మానస, ఐసిడిఎస్ సూపర్వైజర్ నషిమా, సిసి సాంబారెడ్డి, ఉపసర్పంచ్ ఓన్నాల సాంబయ్య, పంచాయతీ కార్యదర్శి సజన, వార్డు సభ్యులు కుడుతల రమేష్, ఓన్నాల బిక్షపతి, మారుపల్లి సూర్య కుమారి, ఐరబోయిన లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన కౌంటర్ల తనిఖీ

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభయహస్తం ఐదు గ్యారెంటీ పథకాల అమలులో భాగంగా చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ కౌంటర్లను మంగళవారం మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్ సందర్శించి తనిఖీ చేశారు. దరఖాస్తుల కోసం వేచి ఉన్న గ్రామస్తులు తమకు దరఖాస్తు రాలేదని స్పెషల్ ఆఫీసర్ ను అడిగారు. అందరికీ దరఖాస్తులు అందేలా చూస్తామని స్పెషల్ ఆఫీసర్ సమాధానం ఇచ్చారు. ఇప్పటికే 2 వేల దరఖాస్తులు పంపిణీ చేశామని, ఇంకా దరఖాస్తుల కోసం ప్రజలు వస్తున్నారని, అధికారుల దృష్టికి తీసుకెళ్లామని రాగానే పంపిణీ చేస్తామని పంచాయతీ కార్యదర్శి రత్నాకర్ తెలిపారు.

బీఆర్ఎస్ 2024 క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నర్సంపేట

బీఆర్ఎస్ 2024 క్యాలెండర్‌ను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆవిష్కరించారు. మంగళవారం బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరించగా బీఆర్ఎస్ వైఎస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ నల్లా మనోహర్ రెడ్డి, గుంటి కిషన్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు నాగెల్లి వెంకట నారాయణ గౌడ్, తిమ్మంపేట సర్పంచ్ మోడెం విద్యాసాగర్, పీఏసీఎస్ వైఎస్ చైర్మన్ సింగతి కార్తీక్, కందిపెల్లి శంకర్, అంబీరు రమేష్, నాగనబోయినన కట్టయ్య, బొంతల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాలను సాధించాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఐనవోలు

ప్రతీ విద్యార్థి లక్ష్యాలను నిర్దే శించుకుని సాధించాలని ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. మండ ల పరిధిలోని నందనం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని పరిసర ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే, వాటర్ టాంక్ కింద నీటిని చూసి వెంటనే మోరం పోసి సమస్యను పరిష్కరించాలని గ్రామ పెద్దలను సూచించారు. సాయంత్రం వరకు సమస్యను పూర్తిచేయా లని ఆదేశించడం జరిగింది. పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థుల కు బొమ్మాని రాకేష్‌రెడ్డి సహకా రంతో పదవ తరగతి పరీక్ష రాసే విద్యార్థి, విద్యార్థినీలకు పరీక్ష ప్యాడ్, పెన్నులను, కంపాస్ బాక్స్‌లనుఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మా ట్లాడుతు పిల్లలందరూ బాగా చదివి మీ తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని అలాగే ముఖ్యంగా అమ్మాయిలు రాష్ట్రంలో జిల్లాను మొదటిస్థానంలో ఉండేలా బాగా చదివి పేరు తీసుకోవాలని రావాలనివిద్యార్థి, విద్యార్థినిలకు సూచించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, జాయింట్ కలెక్టర్ మహేందర్, హను మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వేంకట నరసయ్య రెడ్డి, మండల అధ్యక్షుడు సమ్మెట మహేష్ గౌడ్, బ్లాక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షు డు అబిడి రాజిరెడ్డి, స్కూల్ ప్రిన్సిపల్, టీచర్లతో పాటు గ్రామ పార్టీ అధ్యక్షుడు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుడిసెలు దగ్ధంచేసిన వారిని శిక్షించాలి : సీపీఎం



నవతెలంగాణ-కాజీపేట

ప్రభుత్వ స్థలాల్లో నిరుపేదలు వేసుకున్న గుడిసెలను దగ్ధం చేసిన వారిని వెంటనే శిక్షించాలని కోరుతూ మంగళవారం కాజీపేట తహశీల్దార్‌ను సిపి ఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా కార్య దర్శి సభ్యులు ఎం.చుక్కయ్య వినతిపత్రం అందజేశారు. కాజీపేట మండలంలోని న్యూ శాయంపేట కందుల బండ ప్రాంతంలో సర్వేనెం బర్ 579,599 గల ప్రభుత్వ భూమిలో ఇల్లు లేని పేద ప్రజలు సిపిఎం పార్టీ కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారనీ, అట్టి గుడిసెలను కొందరు గుర్తు తెలియని దుండగులు, భూ కబ్జాదారులు అర్ధరాత్రి సమయంలో దగ్ధం చేశారని, ప్రభుత్వ భూమిని కబ్జా చేయాలనే ఆలోచనతో గుడిసెలు తగలబెట్టారని అట్టి భూమిని కబ్జాకు గురికాకుండా చూడాలని మంగళవారం కాజీపేట తహశీల్దార్‌ను సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు ఏం చుక్కయ్య వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని కాజేయాలని ఉద్దేశంతో భూ కబ్జాదారులు, రియల్ ఎస్టేట్ మాఫియా, గుడిసెలను నిర్దాక్షిణ్యంగా దగ్ధం చేయడం జరిగింది. రెండు సంవత్సరాలుగా అనేక కష్టాలకు ఓర్చుకొని జీవిస్తున్న పేద ప్రజలకు నిలువ నీడలేకుండా చేసిన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలనీ, ప్రభుత్వ భూమిని రక్షించి చుట్టు హద్దులు నిర్మించి అట్టి భూమిని పేద ప్రజలకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేయాలని తాసిల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది అన్నారు.

ప్రభుత్వ భూమిని రక్షించుటకు సిపిఎం పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు ఓరుగంటి సాంబయ్య, జంపాల రమేష్ పాల్గొన్నారు.

కమీషనర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు



నవతెలంగాణ-వరంగల్

నూతన ఆంగ్ల సంవత్సరం 20 24ను పురస్కరించుకొని బల్దియా ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక వరం గల్ ఆర్‌టిఏ మంగళవారం బల్ది యా కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషాను ప్రధాన కార్యాలయంలో మర్యా దపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ సంద ర్భం గా కమీషనర్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన వారి లో వరంగల్ డీటీఓ కుమారిఆఫ్రిన్ సిద్ధిఖీ బల్దియా ఎస్ఈలు కృష్ణరావు, ప్రవీణ్‌చంద్ర, ఎల్ఓ శ్రీనివా స్, ఈఈలు రాజయ్య శ్రీనివాస్, ఎంవీఐ కొల రవీందర్, ఏఓ నరేందర్ ఉన్నారు.



వరంగల్ వాసవిక్లబ్‌కు నూతన కార్యవర్గం ఎంపిక



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ వాసవిక్లబ్‌లో వరంగల్ వాసవి క్లబ్ కు నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షులుగా కే సి జి ఎఫ్ బెలిత వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా పల్లెర్ల వీరన్న, కోశాధికారిగా గందె శ్రీనివాస్ ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైభవం సేవ శిరోమణి కే సి జి ఎఫ్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ గుండా ప్రకాష్‌రావు హాజరై ఎన్నికైన నూతన సభ్యులను అభినందించరూ సేవా కార్యక్రమంలో భాగంగా శ్రీరామ్ బిక్షపతి పేదలకు దుప్పట్లు మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు అనంతరం ఎన్నికైన నూతన సభ్యులను ఉద్దేశించి మాజీ మేయర్ మాట్లాడుతూ వాసవి క్లబ్ అభివద్ధికి పేద ప్రజలకు సేవ చేయుటకు ముందుండి అనేక కార్యక్రమాలు చేయాలని నూతన కార్యవర్గానికి సూచించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి వాసవి క్లబ్ డిస్టిక్ గవర్నర్ గంప సాంబమూర్తి మాట్లాడుతూ వాసవి క్లబ్ సేవ కార్యక్రమాలు ప్రజలకు అందేలా ప్రతి ఒక్క సభ్యులు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్యాల వీర మల్లయ్య , రవ్వ గీత కురవెల్ల రాజగోపాల్ , పుల్లూరి కిషోర్, డాక్టర్ గుంటూరు వెంకట్ నారాయణ, విద్యాల నూతన్ కుమార్, పబ్బతి నాగభూషణం, గుమ్మడవెల్లి సత్యనారాయణ, అయితే ప్రసాద్, గుండా సంతోష్ కుమార్, తాళ్లపల్లి వాసుదేవులు, డాక్టర్ వల్లాల పథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.

మరణం లేని ప్రజా కళాకారుడు సఫ్ధర్ హష్మీ

- పీఎన్ఎం జిల్లా కార్యదర్శి దుర్గయ్య



నవతెలంగాణ-మట్టెవాడ

కళ ప్రజల కోసం, ప్రగతి కోసం ఉపయోగపడాలని తన జీవితాన్ని ప్రజా కళకే అంకితం చేసిన మహనీయుడు కామ్రేడ్ హష్మీ మన మధ్య లేకపోయినా మరణం లేని ప్రజా కళాకారుడని ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా కార్యదర్శి దుర్గయ్య అన్నారు. హష్మీ 35వ వర్ధంతి సందర్భంగా పిఎన్ఎమ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రామ సురేందర్ భవన్లో హష్మీ వర్ధంతి సభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం తమ కళ ని ఉపయోగించి భౌతికంగా మరణించిన కూడా ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచినవాడు హష్మీ అని అన్నారు. ప్రజా కళాకారునికి మరణం అనేది ఉండదన్నారు. విద్యార్థినుండే వామపక్ష భావాలకు ఆకర్షితుడై కళా రంగంలో వీధి నాటిక అనే ప్రక్రియని ప్రయోగాత్మకంగా ఉపయోగించి ప్రజల సమస్యలను ప్రతిబింబించే విధంగా కళారూపాలను తయారు చేసి ప్రజలను చైతన్యవంతం చేసినవాడు హష్మీ అన్నారు. వీధి నాటికను పోరాట ఆయుధంగా మలిచినవారు హస్మి అన్నారు. వారు ప్రదర్శించిన కుర్చీ కుర్చీ కుర్చీ అనే నాటిక ఆనాడు దోపిడీ రాజకీయ వర్గానికి సంచలనంగా మారిందని అన్నారు. చాలా చిన్నచిన్న సన్నివేశాలతో ప్రజలకు అర్థమయ్యే విధంగా వారి సమస్యలను తన కళారూపాల ద్వారా తెలియపరిచారు అని అన్నారు. ఘజియాబాద్ లో అతను తన బందంతో కలిసి హల్లా బోల్ అనే వీధి నాటికను ప్రదర్శిస్తున్న సందర్భంగా ఆనాడు దోపిడీ వర్గ దుండగులు అతనిని హత్య చేయడం జరిగిందని తెలిపారు. అతను మరణించిన హష్మీ పేరు మీద దేశవ్యాప్తంగా అనేక కళాబందాలు ప్రజా సమస్యలను ఎలుగెత్తి చాటుతూ వేలాది ప్రదర్శనలు నేటికీ ఇస్తున్నారని తెలిపారు.

మత ఉన్మాదానికి వ్యతిరేకంగా, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, సమాజంలో ప్రజా కళాకారులు కషి చేయాల్సిన ఆవశ్యకత నేడు ఎక్కువగా ఉన్నదని తెలిపారు. ప్రజానాట్యమండలి ఆ కర్తవ్యాన్ని నిర్వహిస్తూ మునుముందుకు సాగుతుందని తెలిపారు. అచ్చమైన ప్రజా కళాకారుడు హష్మీ అందరికీ ఆదర్శప్రాయుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు సిహెచ్ రంగయ్య, ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా నాయకులు డి రవి, రాజేష్ ఖన్నా, జీవన్, జానీ, మొగిలి, రాజు, ఎల్లస్వామి, శ్రీలత, సమ్మక్క, రజిత తదితరులు పాల్గొన్నారు.

కాళోజీ కళాక్షేత్ర పనుల్లో వేగం పెంచండి

కమిషనర్ షేక్ రిజవాన్ బాషా

నవతెలంగాణ-వరంగల్

కాళోజీ కళాక్షేత్ర నిర్మాణ పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కమిషనర్ షేక్ రిజవాన్ బాషా అన్నారు.మంగళవారం వారు కాళోజీ కళాక్షేత్రాన్ని సందర్శించి పనుల పురోగతిని పరిశీలించి త్వరితంగా పూర్తి చేయుటకు అధికా రులకు పలు సూచనలు చేశారు.కమిషనర్ వెంట కుడా పీ ఓ అజిత్ రెడ్డి, ఈ ఈ భీమ్రావు తదితరులు ఉన్నారు.



దరఖాస్తు స్వీకరణ కేంద్రాల తనిఖీ

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండల కేంద్రంలో స్థానిక గ్రామపంచాయతీ వద్ద, మంగళవారం ట్రైనీ కలెక్టర్ శ్రద్ధశుక్ల ప్రజాపాలనలో ఆరుగ్యారెంటీ లపై, ప్రభుత్వం ప్రవేశపెట్టిన అప్లికేషన్ పారాలను పరీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫారాలు లబ్దిదారులకు అందే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జగత్‌సింగ్, ఎంపీడీవో సునీత, సర్పంచ్ కొమ్మిడి నిరంజన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే గేటు రెండు రోజులు మూసివేత

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలోని బావుపేట రైల్వే గేట్‌ను జనవరి 4,5 తేదీలలో రెండు రోజులు మూసి వేయడం జరుగుతుందని సీనియర్ సెక్షన్ ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడవ రైల్వే లైన్ పనుల నిమిత్తం బావుపేట రైల్వే గేటును రెండు రోజులు మూసి వేయడం జరుగుతుందని, అట్టి మార్గంలో కమలాపూర్ ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గంలో ప్రయాణాలు సాగించాలని కోరారు.

ఆరు గ్యారెంటీల అమలుపై కళా ప్రదర్శన

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలం వడిచర్ల గ్రామంలో ప్రజాపాలన 6 గ్యారంటీల అమలుపై తెలంగాణ సాంస్కృతిక సారథి జనగామ జిల్లా అధ్యక్షులు గట్టగల్ల సంజీవ ఆధ్వర్యంలో మంగళవారం పాటల రూపంలో ప్రజలకు అర్థమయ్యే విధంగా కళాప్రదర్శనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కళాకారులు జనగామ శంకర్, చల్ల మమత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్యను అధికారులు కలిసి 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టరేట్‌లోని క్యాంపు కార్యాలయంలో జిల్లా అధికారులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) సుహాసిని, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్, జెడ్పి సీఈవో అనిల్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రోజారాణి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు డాక్టర్ మనోహర్, డాక్టర్ నరసయ్య, ఉద్యానవన శాఖ అధికారి కేఆర్ లత, డిఎం సివిల్ సప్లై నాగ శ్రీనివాస ప్రసాద్, పంచాయతీరాజ్ ఈఈ చంద్రశేఖర్, జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి, భూముల కొలతలు-రికార్డుల నిర్వహణ జిల్లా అధికారి కొండల్ రెడ్డి, జిల్లా ఖజానాధికారి నరసింహారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రాము, ఇతర అధికారులు ఉన్నారు.

జిల్లాలో కలెక్టర్ శివలింగయ్య సుడిగాలి పర్యటన

- మూడు నియోజకవర్గాల్లో పర్యవేక్షణ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజా పాలన కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు. కార్యక్రమ నిర్వహణలో మూడు నియోజకవర్గాల్లో పర్యవేక్షణ చేశారు. ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా 6 గ్యారంటీల కార్యక్రమం, ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ నాలుగో రోజు కొనసాగుతున్న విషయం తెలిసిందే. అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్‌తో కలిసి జనగామ నియోజకవర్గం, పట్టణంతో పాటు పాలకుర్తి, స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గాల్లో గ్రామసభల నిర్వహణ తీరును ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు. లింగాలగణపురం మండలం వడిచర్ల, పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లో ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా కేంద్రాలలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వీకరించాలని, ప్రతి కేంద్రంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు, ప్రజలు ఏలాంటి సందేహాలు దరఖాస్తుల పూరింపు తదితర సందేహాలు ఇక్కడ తెలుసుకోవచ్చని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతీ కేంద్రంలో ప్రజలందరికీ కావలసిన దరఖాస్తు ఫారాలు సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. కేంద్రానికి వచ్చిన ప్రతీ ఒక్కరి వద్ద నుండి చివరి దరఖాస్తు తీసుకునే వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని కలెక్టర్ వివరించారు. జనగామ పట్టణంతో పాటు జనగామ, స్టేషన్‌ఘన్పూర్, పాలకుర్తి నియోజకవర్గాల్లో షెడ్యూల్ ప్రకారం జరుగుతుందని, ప్రజల సౌకర్యార్థం దరఖాస్తు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు టెంట్లు, కుర్చీలు, తాగునీరు సౌకర్యం కల్పించామని, ఆడవారికి మగవారికి క్యూలైన్లు ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు.

తొర్రూరు, దర్దేపల్లిలో పర్యటన

పాలకుర్తి : ప్రజాపాలన గ్రామసభల్లో దరఖాస్తు వివరాలను రిజిస్టర్‌లో తప్పకుండా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివ లింగయ్య ప్రజాపాలన అధికారులను ఆదేశించారు. మంగళ వారం మండలంలోని తొర్రూరు, దర్దేపల్లి గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు నాయిని మల్లారెడ్డి, ఇమ్మడి ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రజాపాలన గ్రామసభలను జిల్లా అదనపు కలెక్టర్ పర్మర్ పింకేష్ కుమార్‌తో కలిసి సందర్శించి పరిశీలించారు. దరఖాస్తు దారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా పెన్షన్ పొందే వారితోపాటు రేషన్ కార్డు పొందే వారు మరొక దరఖాస్తు రాత పూర్వకంగా అందజేయాలని సూచించారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, డిఆర్‌డిఓ పిడి మొగులప్ప, తహసిల్దార్ తీరందాస్ వెంకటేశం, ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, ఎంపీటీసీలు మడిపల్లి కౌసల్య సోమయ్య, మంద వీరలక్ష్మి సోమయ్య, పంచాయతీ కార్యదర్శులు మహేష్,రమ్య,జయశ్రీ పాల్గొన్నారు.



జఫర్‌గడ్ : తిడుగు గ్రామంలో ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాలను మంగళవారం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్‌తో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వివిధ పథకాల దరఖాస్తుల కోసం ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్‌లు తీసుకోవాల్సిన అవసరం ఉన్నందున ఇదే అదనుగా భావించి కొంతమంది జిరాక్స్ సెంటర్ యజమానులు ప్రజల దగ్గర అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక తహసిల్దార్‌కు సూచించారు. జిరాక్స్ సెంటర్, ఫోటోషాప్, యజమానులు సామాన్య ప్రజల నుండి అధిక ధరలు వసూలు చేయకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, డిఆర్డిఓ మొగులప్ప, మిషన్ భగీరథ ఈ శ్రీనివాస్, డిడబ్ల్యువో జయంతి, లేబర్ ఆఫీసర్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.


పాలకుర్తిలో...

లింగాలగణపురం : మండలంలోని వడ్డిచర్ల గ్రామంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్‌తో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పాలకుర్తి, స్టేషన్‌ఘనపూర్, జనగామ నియోజకవర్గాలతోమ పాటు జనగామ పట్టణాల్లో షెడ్యూల్ ప్రకారం ప్రజా పాలన గ్రామసభలు నిర్వహణ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ, ఎంపీటీసీ మంగమ్మ యాదగిరి, జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, డిఆర్డిఓ మొగులప్ప, మిషన్ భగీరథ ఈ శ్రీనివాస్, డిడబ్ల్యువో జయంతి, లేబర్ ఆఫీసర్ కుమారస్వామి, స్థానిక ఎంపీడీవో సురేందర్, ఎమ్మార్వోలు వినయలత, ఎంపిఓ మల్లికార్జున్, ప్రజాపాలన ప్రత్యేక అధికారులు లత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : మండలంలోని వీఎస్సార్ నగర్, కట్కూర్ గ్రామాలలో ప్రజాపాలనలో తీసుకుంటున్న ఆర్జీలను మంగళవారం మండల అభివృద్ధి అధికారి రఘురామకృష్ణ పరిశీలించారు. ఆర్జీలను ఇబ్బందులు కలగకుండా తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామ సర్పంచ్లు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తాము ప్రభుత్వం నుండి తీసుకోబోయే పథకాలను మాత్రమే ఆర్జీ పత్రంలో నమోదు చేయాలని కోనేటి స్వామి, మూసిని సునీతలు లబ్ధిదారులకు తెలిపారు.


జఫర్‌గడ్‌లో...


లింగాలగణపురంలో...


బచ్చన్నపేటలో...



పర్యావరణ బాటసారికి ఘన స్వాగతం

నవతెలంగాణ-పాలకుర్తి

పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అంటూ అతి చిన్న వయసులో హర్యానా రాష్ట్రానికి చెందిన అజయ్ కుమార్ చేపట్టిన సైకిల్ యాత్ర మంగళవారం పాలకుర్తికి చేరుకోవడంతో పర్యావరణ బాటసారికి పాలకుర్తి ప్రజలు ఘన స్వాగతం పలికారు. దేశంలో పర్యావరణ పరిరక్షణ ప్రజలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల బాధ్యతను గుర్తించడం కోసం 21 ఏళ్ల అజయ్‌కుమార్ 2022 డిసెంబర్ 10న ప్రారంభించిన సైకిల్ యాత్ర ఇప్పటికే దేశవ్యాప్తంగా 18రాష్ట్రాలు తిరిగి పాలకుర్తికి చేరుకున్నారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ప్రజా ప్రతినిధులు మంచుప్పుల సర్పంచ్ బొమ్మగాని కొమురయ్య, ముత్తారం ఎంపీటీసీ బొమ్మగాని మానస భాస్కర్, పాలకుర్తి ఉపసర్పంచ్ తరాల చంద్రబాబు, పాలకుర్తి సీనియర్ వార్డు సభ్యులు గాదపాక ఎల్లయ్య, శివరాత్రి కొమురయ్య, దుంపల సంపత్, నంద్యాల ఉమాకర్, సీనియర్ జర్నలిస్టు ఎడవెల్లి సోము, చేరిపెల్లి అశోక్, కాకర్ల కృష్ణ, తెలంగాణ ఉద్యమకారుడు నలమాస రమేష్ గౌడ్, గాదెపాక కిరణ్, గూడూరు లెనిన్, వివేకానంద తదితరులు అజయ్ కుమార్‌ను పూలమాలతో ఘనంగా సన్మానించి శాలువాలతో సత్కరించారు. అనంతరం పాలకుర్తి నుండి నల్గొండ మీదుగా తన యాత్రను కొనసాగించనున్నట్లు అజయ్ కుమార్ యాత్ర మీడియా మిత్రులకు తెలిపారు.



ఘనంగా కొమ్మూరి పుట్టిన రోజు వేడుకలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం కార్యకర్తలు, నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్‌రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు తినిపించారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్, రాజరాజేశ్వరీ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ధర్మకంచలోని అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. జనగామ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిర, కౌన్సిలర్ వంగాల కళ్యాణి, లీగల్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలేటి సిద్ధిరాములు, యువజన జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, నాయకులు బడికె కృష్ణస్వామి, ఉడుత రవి, పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, కాంగ్రెస్ సేవాలాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డి, దాసరి క్రాంతి, మీడియా ఇంచార్జ్ పిట్టల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



పాలకుర్తి : కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మంగళవారం పాలకుర్తి మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు నలమాస రమేష్ గౌడ్ శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛాన్ని అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మగాని రాజు గౌడ్, రవికుమార్ పాల్గొన్నారు.




బచ్చన్నపేట : మండల కేంద్రంలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగానిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కెక్ కట్ చేసిన అనంతరం స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర రెడ్డి సంఘం నాయకులు



కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలను రాష్ట్రరెడ్డి సంఘం నాయకులు తెలిపారు. మంగళవారం ఆయన నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొమ్మూరి ఆయురారోగ్యాలతో ఉండి ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో అర్జుల కిషన్ రెడ్డి, ఎం.పాపిరెడ్డి, మల్లారెడ్డి, నరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, పలువురు పాల్గొన్నారు.



లింగాలఘనపురం : కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకల్లో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దీప్తి చైర్మన్ పోరెడ్డి మల్లారెడ్డి శాలువతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు రమేష్, కన్వీనర్ సదానందం, తదితరులు ఉన్నారు.

గుండెపోటుతో నెల్లుట్ల కారోబార్ మృతి

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని నెల్లుట్ల గ్రామానికి చెందిన చెరుకు కృష్ణస్వామి కారోబార్ గుండెపోటుతో మంగళవారం మృతి చెందారు. సర్పంచ్ చిట్ల స్వరూపరాణి భూపాల్ రెడ్డి, ఎంపిపి జయశ్రీ ఉపేందర్ రెడ్డి, దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నెల్లుట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారి పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో నాయకులు నర్సింగ రమేష్, నాగరాజు, రాజు, భాస్కర్, యాదగిరి పాల్గొన్నారు.

గుండెపోటుతో కార్యదర్శి మృతి

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలంలోని కళ్లెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొల్లూరి మల్లయ్య కొడుకు పంచాయతీ కార్యదర్శి చిల్పూరు మండలం కొండాపూర్ కార్యదర్శి కొల్లూరి రాజు గుండె పోటుతో సోమవారం మృతి చెందారు. మంగళవారం జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి రాజు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ తిప్పరపు ఇరమ్మ గణేష్, పీఏసీఎస్ ఎల మూర్తి, మబ్బు రమేష్, శివ, రాంబాబు, బైర రవి, రాజు, నాగారం గ్రామ అధ్యక్షుడు నగేష్, కళ్లెం యూత్ అధ్యక్షుడు ప్రసాద్ పాల్గొన్నారు.

రిజర్వాయర్ పనులు చేపట్టాలి : ఎమ్మెల్యే కడియం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

రిజర్వాయర్ నుంచి వ్యవసాయ పొలాలకు సాగునీరు అందించే కాలువలు ఇబ్బంది కరంగా మారి, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సంభందిత శాఖ అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి రైతుల సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశించారు. రిజర్వాయర్ కింద ఉన్న 4 తూముల ద్వారా సాగునీరు తమ పొలాలకు సాగునీరు అందడం లేదని స్థానిక రైతులు ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిసి విన్నవించగా మంగళవారం ఐబీ శాఖ అధికారులతో కలిసి రిజర్వాయర్ కాలువను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కడియం మాట్లాడుతూ స్థానికంగా 48వందల ఎకరాల ఆయకట్టుకు పంట కాలువలు, తూములను సాగునీరు అందడంలో కాలువల్లో తుంగ, మట్టి చేరి, రిజర్వాయర్ పైన నడవడానికి కూడా వీల్లేకుండా పెరిగిన ముల్ల తుప్పలను తొలగించి, ఒక్క ఎకరాకు కూడా ఇబ్బంది తలెత్తకుండా త్వరితగతిన ముమ్మర పనులు చేపట్టాలని ఆదేశించారు. శాశ్వత పరిష్కారంగా అధికారులు చొరవ తీసుకుని ప్రణాళిక సిద్ధం చేసి అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఈ వినయ్ బాబు, డీఈ సంపత్, ఏఈ యాసర్, జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బెల్దే వెంకన్న, బూర్ల శంకర్, నీల గట్టయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాణి, ఎంపిటిసిలు గన్ను నర్సింహులు, రజాక్, మునిగెల రాజు, గట్టు రమేష్, తోట సత్యం, తదితరులు పాల్గొన్నారు.



రాజకీయాలకతీతంగా ప్రజాపాలనను సాగించాలి

రాజకీయాలకతీతంగా ప్రజాపాలనను సాగించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఇచ్చిన గడువులోగా అమలు చేస్తే తాము స్వాగతిస్తామని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని చాగల్ గ్రామంలో ప్రజాపాలన గ్రామసభ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి శాసనసభలో చెప్పినట్లు గుర్తు చేశారు. రైతులకు రైతు బంధు జమ కాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో డిసెంబర్ 28 నుంచి ఈనెల 6 వరకు గ్రామాల్లో సభలు నిర్వహించడంతో ప్రజలకు మేలు జరిగితే సంతోషిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాణి, లింగారెడ్డి, ఎంపిటిసి స్వరూపగణేష్, ఉప సర్పంచ్ రజిత రాజేష్, అన్నేపు ఐలయ్య, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. మండలంలోని వెలికట్ట గ్రామ శివారు మిషన్ భగీరథ గెస్ట్‌హౌజ్‌లో పంచాయతీరాజ్, ఇరిగేషన్, మిషన్ భగీరథ,రవాణా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తుందని, ఖరీఫ్‌లో పంటలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని ప్రతీ గ్రామానికి సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీరిచ్చి రైతుల కళ్లల్లో ఆనందం నింపాలన్నది నా ఆకాంక్ష అని, అందుకు తొలి అడుగు వేస్తున్నానని తెలిపారు.పెండింగ్ ప్రాజెక్టులనుసకాలంలో పూర్తి చేయాలని, సిసి, మెటల్ రోడ్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అన్ని గ్రామాలకు మంచినీటి సరఫరా సక్రమంగా అందించాలని ఆదేశించారు. ఆర్టీసీ బస్సుల్లో ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, మేడారం జాతరకు తొర్రూరు డిపో నుంచి సరి పోయే బస్సులను ఏర్పాటు చేయాలని, నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి కంకణ బద్ధురాలినై ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డీఈ శ్రీనివాస్, ఏఈ వెంకటేశ్వర రెడ్డి, పీఆర్ ఏఈ యుగంధర్, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, నాయకులు నిరంజన్ రెడ్డి, తిరుపతిరెడ్డి, పెదగాని సోమయ్య, సుంచు సంతోష్, మేకల కుమార్, రాపాక సత్య నారాయణ, కుమారస్వామి, సురేష్ నాయక్, సోమ రాజశేఖర్, మెరుగు మల్లే శంగౌడ్, చాపలబాపురెడ్డి పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న స్ఫూర్తితో ముందుకు సాగుతాం

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు



సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో పరిపాలనలో ముందుకు సాగుతామని పాలకుర్తి ఎమ్మెల్యే ఝాన్సీ యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం తొర్రూర్‌లో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద కంఠమహేశ్వర గౌడ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలోని సబ్బండ వర్గాల ప్రజలు ఆదరించి మమ్మల్ని భారీ మెజార్టీతో గెలిపించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ వారికి ఇచ్చినటువంటి హామీలను ఒక్కొక్కటిగా తప్పకుండా నెరవేరుస్తామని తెలిపారు. గౌడ గీత కార్మికుల సంక్షేమానికి గౌడల అభ్యున్నతికి పాటుపడతామని, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానని, సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై పెట్టేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఇక్కడే ప్రజలకు అందుబాటులో ఉంటానని ఏ సమస్య ఉన్నా నేరుగా కలిసి చెప్పవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు నిమ్మల శేఖర్ గౌడ్, గీతా కార్మిక సంఘ అధ్యక్షులు జలగం స్వామి గౌడ్, గౌరవాధ్యక్షులు చీకటి రమేష్ గౌడ్, పరపతి సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు రావుల యాదగిరి గౌడ్, ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ఓం ప్రకాష్ గౌడ్, కోశాధికారి జలగం రామ్మూర్తి గౌడ్, గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, గోపా మండలాధ్య క్షులు రాయిపెల్లి యాకయ్య గౌడ్, దూలం శ్రీనివాస్ గౌడ్, సారకొల్ల గౌడ్ బొమ్మగాని నరసయ్య గౌడ్, నాగపురి అశోక్ గౌడ్, కోటగిరి కుమార్ గౌడ్ సభ్యులు బొలగాని ఉప్పలయ్య గౌడ్,బొమ్మగాని యాకయ్య గౌ డ్, జలగం ఐలయ్య గౌడ్ నిమ్మల రవి గౌడ్, నిమ్మల యాకన్న గౌడ్, జలగం శంకర్ గౌడ్, మోడెం సోమన ర్సయ్య గౌడ్, రావుల రాములు గౌడ్, నిమ్మల వెంకన్న గౌడ్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు సోమా రాజశేఖర్, మండలాధ్యక్షులు సుంచు సంతోష్, నిరంజన్ రెడ్డి, పెదగాని సోమయ్య పాల్గొన్నారు.

కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా కలెక్టర్ శశాంకకు మంగళవారం ఐడిఓసిలోని కలెక్టర్ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు స్వీట్స్, మొక్కలు, జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు, నోట్స్‌లు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడి పూడి నవీన్ రావు, అదనపు కలెక్టర్ డేవిడ్, డిఆర్డిఏ పీడీ సన్యాసయ్య, ఈఈ ఆర్ అండ్ బి తానేశ్వర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, సహకార శాఖ అధికారి ఖుర్షీద్, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, మైనార్టీ వెల్ఫేర్ శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, మత్స్య శాఖ అధికారిని నాగమణి, బీసీ సంక్షేమ అధికారి నరసింహ స్వామి, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదుల దాడిని ఖండించాలి

- బహుజన కులాల ఐక్యవేదిక

నవతెలంగాణ-పాలకుర్తి

నాస్తిక హేతువాది, కమ్యూనిస్టులు అంబేద్కర్ వాదులపై మతోన్మాదుల దాడిని ఖండించాలని బహుజన కులాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుమ్మడి రాజు సాంబయ్య ప్రజలను, మేధావులను కోరారు. మత, మూఢ విశ్వాసాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న అనేక మంది వ్యక్తులు, సంస్థలు సంఘాల నాయకులపై బిజెపి మతోన్మాదుల దాడులను ఖండించాలని పిలుపు నిచ్చారు. ఈనెల 1న ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో అంబేద్కర్ లిస్టులు మూఢనమ్మకాల నిర్మూలన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన విజయ్ దివాస్ కార్యక్రమాన్ని బిజెపి మతోన్మాదులు అయ్యప్ప స్వాముల మాలలో ఉన్న అమాయక భక్తులను రెచ్చగొట్టి సభ జరగకుండా అడ్డుకోవడం అవివేకమన్నారు. బైరి నరేష్ క్షమాపణ చెప్పాలని మతోన్మాదులు డిమాండ్ చేయడం ఉందన్నారు. 2022లో జరిగిన ఘటనకు ఇప్పుడేం సంబంధం అని ప్రశ్నించారు. శాస్త్రీయంగా జీవిద్దాం అనే మంచి ఉద్దేశంతో మూఢ నమ్మకాలపై ప్రచారం నిర్వహిస్తుంటే దౌర్జన్యం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రాళ్లు కర్రలతో దాడి చేయాలని ప్రయత్నిస్తుండగా ప్రాణాలతో బయటపడిన బైరి నరేష్ కుటుంబం గాండ్ల సుజాతల జంట మూఢనమ్మకాల నిర్మూలన సంఘాన్ని స్థాపించి సమాజంలో ఉన్న అజ్ఞానాన్ని తొలగించడానికి నిస్వార్థంగా కృషి చేస్తున్నారని తెలిపారు. బిజెపి మతోన్మాదుల ముసుగులో అయ్యప్ప స్వాములు బైరీ నరేష్ కారునూ డీ కొట్టారని, అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మతోన్మాదుల ముసుగులో బిజెపి రౌడీ రాజకీయాలను ప్రోత్సహిస్తుందని మండపడ్డారు. బైరీ నరేష్‌పై దాడి చేసిన మతోన్మాదులపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన కులాల ఐక్య వేదిక నాయకు మోత్కుపల్లి విజయ్, నాస్తిక సమాజం జిల్లా నాయకు మల్యాల లక్ష్మణ్,విముక్త చిరుతల ఖచ్చి పార్టీ జిల్లా అధ్యక్షుడు బొట్టు శ్రీధర్, పసులాది ప్రశాంత్, కోతి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

- టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్

నవతెలంగాణ-పాలకుర్తి

పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో గల ఎమ్మార్సీలో టిపిటిఎఫ్ క్యాలెండర్‌ను విద్యాశాఖ నోడల్ అధికారి పోతుగంటి నరసయ్యతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్నారు. జీవో 317 అమలు కారణంగా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులు ఉద్యోగులను వారి సొంత జిల్లా జోన్లకు పంపించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. 398 వేతనంతో స్పెషల్ టీచర్‌గా పని చేసిన సర్వీస్కు నేషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, పండిట్ పిఈటి అప్డేట్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లు, వెంకటనర్సయ్య, శేషు, ఇందిర, శాహేసుల్తానా, శ్రీనివాస్, ఎంఆర్సి సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

మృతురాలికి మాజీ మార్కెట్ చైర్మన్ నివాళులు

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళ నాయకురాలు కొంతం చిలుకమ్మ మృతి చెందగా వారి మృతదేహంపై స్టేషన్ ఘనపూర్ మాజీ మార్కెట్ చేర్మెన్ బిక్షపతి కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ పరామర్శలో మండల మాజీ అధ్యక్షులు చిట్టీమల్ల కృష్ణమూర్తి, గ్రామశాఖ అధ్యక్షులు మాచర్ల మహేందర్, రాయపర్తి చంద్రయ్య, రాజహంస, కాట కుమార్, జీమ్ లాల్, జాఫర్‌గడ్ గ్రామశాఖ అధ్యక్షులు నీలం రాజయ్య, కులసంఘ పెద్దలు పాల్గొన్నారు.



అర్హులను సంక్షేమ పథకాలకు గుర్తిస్తాం

- మున్సిపల్ కమిషనర్ ఏ.రాజు



నవతెలంగాణ-మరిపెడ

అభయహస్తం, ఆరు గ్యారంటీల పథకాలకు అర్హులైన వారిని గుర్తిస్తామని మరిపెడ మున్సిపల్ కమిషనర్ఏ.రాజు అన్నారు. మంగళవారం స్థానిక 13వ వార్డులో ప్రజా పాలన సభ జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన అభయహస్తం ప్రజాపాలనలో భాగంగా అన్ని వార్డుల్లో సభలు నిర్వహిస్తున్నట్లు, దరఖాస్తుల స్వీకరణ జనవరి 6 వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. దరఖాస్తులన్నీ పరిశీలించిన తర్వాత వివిధ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, మిషన్ భగీరథ ఏఈ నామ రాకేష్ పాల్గొన్నారు.

పాఠశాలకు దాతల సహాయం అభినందనీయం

- ప్రధానోపాధ్యాయురాలు లీలా శోభ



నవతెలంగాణ-పెద్దవంగర

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు అందిస్తున్న సాయం అభినందనీయమని బొమ్మకల్లు జెడ్పీ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు లీలా శోభ అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఆల్ ఇన్ వన్స్, ఐదుగురు పేద విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. సర్కారు పాఠశాలల బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ వరంగల్ అధ్యక్షుడు మామిడాల రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి బండి మన్మోహన్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, రెహమాన్, కృష్ణ, సురేష్, వహీద్ పాషా, సీఆర్పీ రంగన్న తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలనను పరిశీలించిన కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-బయ్యారం

ప్రజాపాలన కార్యక్రమంలో అభయహస్తం గ్యారెంటీల పథకాలకు స్వీకరిస్తున్న దరఖాస్తుల పూరింపుపై ప్రజల్లో నెలకొన్న అపోహలు తొలగించాలని, సమస్యలను నివృత్తి చేస్తూ దరఖాస్తు స్వీకరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులకు సూచించారు. మంగళవారం మండలంలోని కొత్తపేట గ్రామంలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తు స్వీకరణపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేస్తూ ప్రతీ ఒక్కరి వద్ద దరఖాస్తు స్వీకరించాలన్నారు. వైద్య శిబిరం ఏర్పాటును ప్రజలకు తెలిసేలా సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. దరఖాస్తు స్వీకరణలో దరఖాస్తు దారుని పేరు, సెల్ నెంబర్ తప్పక నమోదు చేయాలని సూచించారు. ప్రజలు ఇబ్బంది పడకుండా మరుగుదొడ్ల సౌకర్యం ఉందా..?లేదా..?అని అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల స్వీకరణ కొరకు ఏర్పాటు చేసిన టెంట్, బారి కేడింగ్ సైన్ బోర్డ్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇర్ప మమత, వైస్ ఎంపిపి గణేష్, ప్రత్యేక అధికారి నరేందర్, బాలరాజు, ఎంపీడీఓ సత్యనారాయణ రెడ్డి, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాపాలనలో ప్రజలు భాగస్వాములు కావాలి : జెడ్పీ చైర్‌పర్సన్



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలో మంగళవారం జరిగిన ప్రజాపాలన, అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ బిందు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ తీసుకొచ్చిన ప్రజాపాలన, అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై ఏర్పాటు చేసిన కౌంటర్లలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అప్లికేషన్లు నింపడంతో పాటు అభయ హస్తం పథకాలను లబ్ధిదారులకు అందజేసేలా చూడాలని, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రోడ్లు, మౌళిక సదుపాయాలు కల్పించామని, ప్రస్తుత ప్రభుత్వం ఆ అభివృద్ధిని కొనసాగించాలని తద్వారా ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధనసరి కోటమ్మ, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, ఎంపిటిసిలు తిరుమల శైలజ ప్రభాకర్ రెడ్డి, తమ్మిసెట్టి కుమారి, ఉప సర్పంచ్ వీరబోయిన కవిత సంపత్, వార్డు సభ్యులు, మండల ప్రత్యేకాధికారి లక్ష్మి నారాయణ, ఎంపిడిఓ సత్యనారాయణ రెడ్డి, తహసీల్దార్ ఇమ్మానుయల్, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకోవాలి



నవతెలంగాణ-పెద్దవంగర

ఆరు గ్యారెంటీ పథకాల కోసం అర్హులైన ప్రతీ ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్ అన్నారు. మండలంలోని ఉప్పెరగూడెం, పెద్దవంగర, చిన్నవంగర, చిట్యాల గ్రామాల్లో మంగళవారం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, తహశీల్దార్ వీరంగటి మహేందర్‌తో కలిసి ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాల్లో ఈ నెల 6 వరకు ప్రజాపాలన కార్యక్రమం కొనసాగుతుదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సత్యనారాయణ, ఆర్ఐ భూక్యా లష్కర్, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, సర్పంచులు దుంపల జమున సమ్మయ్య, వెనుకదాసుల లక్ష్మీ శర్మ, జలగం లక్ష్మీ, రావుల శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ శ్రీరామ్ రాము, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్స్, వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీవో



నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణ ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారంటీల పథకాన్ని ప్రజలు సద్వినియోగపరుచు కోవాలని మరిపెడ ఎంపీడీవో కే.ధన్‌సింగ్ అన్నారు.మంగళవారం మండలంలోని అబ్బాయి పాలెం, గాలివారిగూడెం, చిల్లంచర్ల, గుండెపుడి, రాంపురం, తదితర గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు సర్పంచుల అధ్యక్షతన నిర్వహించారు. అబ్బాయి పాలెంలో జరిగిన సభకు జిల్లా కాంగ్రెస్ నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డితో కలిసి ఎంపీడీవో కే.ధన్‌సింగ్, హాజరు కాగా ఆయన ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రజలకు చదివి వినిపించారు. మూడు ప్రాంతాల్లో వేర్వేరుగా జరిగిన ఈ గ్రామసభలకు తాహసిల్దార్ డి.సైదులు, ఎంపీఓ పూర్ణచందర్ రెడ్డి, సిడిపిఓ శిరీష, పిఆర్ ఏఈ శ్రీనివాస్ నాయక్, ఎలక్ట్రిసిటీ ఏఈలు పావని, మహేష్, వెలుగు ఏపీఎం రాములు, ఆర్ఐ నందా నాయక్, పంచాయతీ కార్యదర్శులు, హెల్త్‌డిపార్ట్మెంట్, పోలీస్ శాఖ, ఇతర ప్రభుత్వ శాఖ అధికారులు, గ్రామ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

6న మాల మహానాడు రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం

- రాష్ట్ర పొలిట్ బ్యూరో చైర్మన్ అశోద భాస్కర్



నవతెలంగాణ-తొర్రూరు

ఈ నెల 6న హైదరాబాద్ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మాలమహానాడు విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర పొలిట్ బ్యూర్ చైర్మన్ అశోద భాస్కర్ అన్నారు. తొర్రూర్ డివిజన్ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు గొడిశాల నవీన్ అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విస్తృత స్థాయి సమావేశానికి మాలమహానాడు రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం భవిష్యత్తు కార్యాచర ప్రణాళిక రూపొందిస్తామని, దళితుల ఐక్యత కోసం మరింత ముందుకు పోతామని తెలిపారు. రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం తరువాత జిల్లా, మండల కమిటీలు ఏర్పాటు చేసి సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారప్రతినిధి చిట్టిమల్ల మహేష్, జిల్లా ప్రచార కార్యదర్శి చెదల యాకంతం, డివిజన్ నాయకులు ఎనమాల రాకేష్, మండల నాయకులు అనపర్తి నాగేష్, గార అనిల్, ధర్మయ్య తదితరుల పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో పాడి గేదె మృతి



నవతెలంగాణ-చిన్నగూడూరు

విద్యుత్‌షాక్‌తో పాడి గేదె మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. బాధితులు ఉగ్గంపల్లి గ్రామం ధూమ్ల తండాకు చెందిన బానోత్ హచ్చా తెలిపిన వివరాల ప్రకారం పిల్లి ఎల్లయ్య పొలం వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫారం సపోర్ట్ వైరుకు విద్యుత్ సరఫరా కావడంతో ప్రమాదవశాత్తుకు గురై అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు. సుమారుగా 50 వేల రూపాయల ఆస్తి నష్టం జరిగిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం

- ప్రజాపాలన గ్రామ సభలను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్







నవతెలంగాణ-గూడూరు

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా ప్రభుత్వ ఉద్యోగులకు హామీలన్నీ నెరవేరుస్తామని అందుకు కావలసిన ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు. మంగళవారం గూడూరు గ్రామపంచాయతీలో ప్రజాపాలన అభయహస్తం ఆరోగ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి హాజరైన మురళి నాయక్ దరఖాస్తుల స్వీకరించిన అనంతరం మాట్లాడారు. గత ప్రభుత్వంలో తెలంగాణ ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని, ప్రక్రియలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ ముమ్మరం చేశామని, ఎవరు ఆందోళన చెందవద్దని అందరూ వద్ద దరఖాస్తుల స్వీకరించి పరిశీలిస్తామన్నారు. అర్హులైన వారందరికీ తప్పక పథకాలను అమలు చేస్తామన్నారు. ఈ సందర్భంగా శివాలయం, లక్ష్మీనరసింహస్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంగన్వాడి టీచర్లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ సూర్యనారాయణ, ఎంపీడీవో ఏం.అశోక్ కుమార్, ఎంపీడీవో రోజా రాణి, జెడ్పి కోఆప్షన్ నెంబర్ ఎండి కాసిం, గ్రామ సర్పంచ్ నునావత్ రమేష్, ఎంపీటీసీలు కత్తి స్వామి, నూకల రాధిక, అధికారులు, జిల్లా నాయకులు వాంకుడోత్ కుమార్, ప్రదీప్ రెడ్డి, చంటి స్వామి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం చేపట్టిందని ప్రజలకు దక్కాల్సిన పథకాల కోసం ఒక్క దరఖాస్తు సమర్పిస్తే సరిపోతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు. మంగళవారం కేసముద్రం మండలలోని కేసముద్రం స్టేషన్, కేసముద్రం విలేజ్ కల్వల గ్రామాలలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన మేనిఫెస్టోలో భాగంగా 6 గ్యారంటీల పథకాలు అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. గత ప్రభుత్వం అరాచక పక్షపాత పరిపాలన కొనసాగించిందని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పారదర్శకంగా పరిపాలన సాగిస్తుందని, ప్రజలు ఏలాంటి అపోహలకు గురి కావద్దని కాంగ్రెస్ ఇచ్చిన హామీలను కట్టుబడి పనిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో కేసముద్రం స్టేషన్ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, కలవల సర్పంచ్ గంట సంజీవరెడ్డి, కేసముద్రంస్టేషన్ ఉపసర్పంచ్ ముత్యాల నాగమణి, జిల్లా డిహెచ్ఓ సూర్యానారాయణ, కేసముద్రం ఎంపీడీవో రవీందర్ రావు, ప్రత్యేక అధికారి భవానీ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకొస్తే వెంటనే స్పందించి వారి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో ప్రజాపాలనలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే రెండు గ్యారెంటీలను అమలు చేశామని, మిగతా గ్యారంటీలను కూడా అమలు చేస్తామన్నారు. మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు పోలీస్‌స్టేషన్, ఎంపిడిఓ ఆఫీస్ త్వరగా ఏర్పాటు చేసేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దార్ల రామ్మూర్తి అడిషనల్ కలెక్టర్ డేవిడ్, ఎంపీడీవో రవీందర్రావు, నోడల్ ఆఫీసర్ సూర్యనారాయణ,తాసిల్దార్ తోట సూర్యనారాయణ, స్పెషల్ ఆఫీసర్ రామకృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, డైరెక్టర్ కొట్ల మహేందర్, ఉప సర్పంచ్ గుండ్రపల్లి దేవేందర్, ఎంపీటీసీలు తమ్మడపల్లి రజని కుమార్, పింగిలి రజిత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల అమలే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే యశస్వినీ



నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం తొర్రూరు మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో కౌన్సిలర్ ఎన్నమనేని శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగిన ప్రజా పాలన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పథకాల అన్నింటికీ ఒకటే దరఖాస్తు ఉంటుందని, లబ్ధిదారులు ఏ పథకానికి దరఖాస్తు చేస్తున్నారో అందులో పొందుపరచాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే తప్పదన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల మంజూరులో ఎవరైనా డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. లబ్ధిదారులు ఎవరు ఎవరికి డబ్బులు ఇవ్వకూడదని, లబ్ధిదారులను ఎంపిక చేయడంలో ఏలాంటి దళారీ వ్యవస్థకు తావులేదన్నారు. చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య మాట్లాడుతూ జిల్లాలో తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధి వేగవంతంగా జరిగిందని, పార్టీలకతీతంగా అభివృద్ధికి సహకరిస్తామన్నారు. ప్రతీ ఇంటికి 6 గ్యారంటీల దరఖాస్తు ఫారం అందజేస్తామని ప్రభుత్వం తెలిపినప్పటికీ దరఖాస్తు ఫారాల కొరత ఏర్పడుతుందని సమావేశంలో పాల్గొన్న ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రోజా ప్రభుదాస్, దొంగరి రేవతి, నాగజ్యోతి, భూసాని రాము, కో ఆప్షన్ సభ్యులు కుర్ర కవిత, మున్సిపల్ మేనేజర్ కట్టా స్వామి, ఏఈ రంజిత్, ప్రజలు పాల్గొన్నారు.

చిగురిస్తున్న 'రేషన్' ఆశలు..!

- కొత్త కార్డుల జానకి ప్రభుత్వం కసరత్తు
- పెండింగ్‌లో వేలాది దరఖాస్తులు
- అన్ని పథకాలకు రేషన్ కార్డుతోనే లింకు

నవతెలంగాణ-తొర్రూరు

కొత్త రేషన్‌కార్డుల జారీపై అర్హుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఇప్పటికే దరఖాస్తు చేసుకొని ఎదురుచూస్తున్న వారి నిరీక్షణ ఫలించే సమయం ఆసన్నమైంది. గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా జారీ చేయలేదు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డుల మంజూరుకు ఏర్పాట్లు చేస్తుంది.ఈనెల 28 నుంచి దరఖాస్తులను అధికారులు స్వీకరిస్తున్నారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న తర్వాత అన్ని అర్హతలు ఉండి రేషన్ కార్డులు రానివారు తమ సమస్యను చెప్పుకునేందుకు ప్రభుత్వంగ్రామసభలు ఏర్పాటు చేసింది.

స్పష్టత వస్తేనే...

గత ప్రభుత్వం 2018, అక్టోబర్ 4 నుంచి నూతన రేషన్ కార్డులకు దరఖాస్తులను స్వీకరించింది. దీంతో తొర్రూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆరు మండలాల్లో రేషన్ కార్డులు లేని ప్రజలు తహసీల్దార్ కార్యాలయాల్లో, మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకొన్నారు. అర్హులకు కార్డులు జారీ చేయకపోగా, కొత్తగా దరఖాస్తు చేసుకునే అవకాశం కూడా లేకుండా పోయింది. దరఖాస్తుల స్టేటస్ ఏమిటో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. ఏళ్ల గడిచిన కార్డులు జారీ కాకపోవడంతో దరఖాస్తుదారులు ఇక ఆశలు వదులుకున్నారు. ప్రస్తుతం కొత్త ప్రభుత్వం రేషన్ కార్డుల జారీకి దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయించింది. అయితే గతంలో దరఖాస్తు చేసుకున్న వారు మరోసారి చేసుకోవాలా..? వద్దా..? చేసుకోని వారికే అవకాశం ఇస్తారా..? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

రేషన్ కార్డుతోనే పథకాలు...

ప్రభుత్వం అన్ని పథకాలకు రేషన్ కార్డు అర్హతగా పరిగణిస్తుంది. ఆరోగ్యశ్రీ తో పాటు ప్రభుత్వం నుంచి అందించే పలు పథకాలకు రేషన్ కార్డు ఉంటేనే ఎంపిక చేస్తున్నారు. ప్రస్తుతం 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్‌తో పాటు చేయూత పథకంతో మహిళలకు నెలనెలా అందించే 2500 రూపాయలకు కూడా రేషన్ కార్డును తప్పనిసరి చేస్తారని తెలుస్తుంది. దీంతో రేషన్‌కార్డు లేని అర్హులు ఆందోళన చెందుతున్నారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకే : బి.వినోద్ కుమార్, తహసీల్దార్, తొర్రూరు



గతంలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి సంబంధించిన నిబంధనలతో పాటు, కొత్త కార్డు కోసం దరఖాస్తులపై ఇంకా ఏలాంటి ఆదేశాలు రాలేదు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిబంధనల ప్రకారం కార్డులు జారీ ఉంటుంది. కార్డులో మార్పులు, చేర్పులు సైతం నిబంధనల ప్రకారమే చేపడతాం.

పదవీ విరమణ ఉద్యోగానికి... ఉద్యమాలకు కాదు...

- సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జీ.నాగయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

ఉద్యోగానికి పదవీ విరమణ ఉంటుందని, ప్రజా ఉద్యమ నాయకులకు పదవీ విరమణ ఉండదని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య అన్నారు. స్థానిక పెరుమాండ్ల జగన్నాథం భవనంలో మంగళవారం సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన రైల్వే ఉద్యోగి, కార్మిక నాయకుడు గుండా వెంకటేశ్వర్లు పదవీ విరమణ సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడారు. గుండా వెంకటేశ్వర్లు చిన్ననాటి నుండి కమ్యునిస్టు మార్క్సిస్టు పార్టీ పట్ల ఆకర్షితులై ప్రజా ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొన్నారని, పార్టీ అభివృద్ధి కోసం పాటుపడ్డారు. ఇటు ఉద్యోగాన్ని, అటు ఉద్యమాన్ని రెండు కళ్ళల కాపాడుకుంటూ ముందుకెళ్లారని నాగయ్య చెప్పారు. భవిష్యత్తులో తన పూర్తి కాలం సీపీఎం పార్టీకి కేటాయించాలని కోరారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.రాములు మాట్లాడుతూ గుండా వెంకటేశ్వర్లు సీపీఎం పోరాటాల్లో కీలకంగా పనిచేశారని, పార్టీ కష్ట నష్టాల్లో కూడా వెన్నుదన్నుగా ఉన్నారన్నారు. ఆయన ఉద్యోగానికి పదవీ విరమణ చేసినప్పటికీ పేద ప్రజల హక్కుల సాధన కోసం జరిగే పోరాటాల్లో ముందుండాలన్నారు. అనంతరం గుండా వెంకటేశ్వర్లు ఉపేంద్ర దంపతులను, నాయకులు, కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, ప్రజా సంఘాల నాయకులు, సూర్ణపు సోమయ్య, ఆకుల రాజు, సమ్మెట రాజమౌళి, సామ మల్లారెడ్డి, దాశయ్య, జగదీష్, గునిగంటి రాజన్న, ఏం. కోటయ్య, గాడిపెల్లి ప్రమీల, కుర్ర మహేష్, భాగ్యమ్మ మచ్చ వెంకన్న, దాసరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హక్కులకు భంగం కలిగించే చర్యలు మానుకోవాలి

- తుడుందెబ్బ మండలాధ్యక్షులు కోర్స నరేష్



నవతెలంగాణ-బయ్యారం

ఏజన్సీ ప్రాంతాల్లో సహజ సిద్ధమైన ప్రకృతి వనరులు ఖనిజ వనరులపై పూర్తి హక్కు రాజ్యాంగంలో ఆదివాసీలకు కల్పించబడుతూ చట్టాలు తీసుకొచ్చారని, వారి సంక్షేమం కోసం విద్యా, ఉద్యోగ, ఉపాధి తదితర రంగాల్లో ప్రత్యేక రిజర్వేషన్లు రూపొందించబడ్డాయని తుడుందెబ్బ మండలాధ్యక్షులు కోర్స నరేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో గిరిజనేతరులు గిరిజన చట్టాలను ఉల్లంఘించి అక్రమంగా భూములు దోచుకొన్నారని, అలాగే 1ఆఫ్ 70 భూముల్లో అక్రమంగా అంతస్తులు భవంతులు కట్టుకొన్నాది నిజం కాదా..? అని, ఏజెన్సీలో విచ్చల విడిగా వడ్డీ వ్యాపారాలు చేసుకొంటూ అక్రమంగా సొమ్ముచేసుకొంటు వాటిని కాపాడుకొనుటకు గిరిజనేతరులంత ఏకమై మండల కేంద్రంగా రిలే నిరాహారదీక్షల పేరుతో రాజ్యాంగపు చట్టాలపై అసత్యపు ఆరోపణలు చేస్తూ ప్రజా స్వామ్యన్ని భ్రష్టుపట్టించే చర్యలకు పాల్పడుతున్నారన్నారని, ఇప్పటికైనా అప్రజాస్వామిక చర్యలను మానుకొకపోతే ఏజన్సీలో ఆదివాసీలు కన్నెర్ర చేయక తప్పదని అప్పుడు జరిగే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఏజెన్సీ మండలం అయిన బయ్యారంలో మండలం కేంద్రంగా రియల్ఎస్టేట్ వ్యాపారంచేస్తున్నది గిరిజనేతరులు కాదా..? అని, అధికారులకు లంచాలు ఇచ్చుకుంటూ గిరిజన చట్టాలను తొక్కేస్తు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కోట్ల రూపాయలు సంపాదించుకుంటున్న మండల గిరిజనేతరులు గిరిజన చట్టాలనుయ తీసివేయాలంటూ వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించడం వారి స్వార్థపూరిత చర్యలుగా భావిస్తున్నామన్నారు. ఏజెన్సీలోనీ భూములకు దొంగ పట్టాలు చేయించుకొని కొన్ని వేల ఎకరాలకు కోట్లాది రూపాయల రైతు బంధు తీసుకుంటోంది గిరిజనేతరులు అని అన్నారు. గిరిజన యాక్ట్ ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేస్తే బయ్యారంలో గిరిజనేతరులు నూటికి నూరుశాతం మైదాన ప్రాంతాలకు తరలించబడతారని గుర్తు చేస్తూ ఇన్ని రకాలుగా ఆదివాసీలు ఏజెన్సీలో నష్టపోతున్న ప్రభుత్వం గిరిజనేతరుల వలసలను అరికట్టక పోవడం ప్రజాస్వామ్యనికే సిగ్గుచేటుగా ఉందన్నారు. గిరిజన చట్టాలు పకడ్బందీగా అమలుచేయకపోతే మరో మణిపూర్ గిరిజన పోరాటం తప్పదని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని జిల్లా మండల యంత్రాంగాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ మండల ప్రధాన కార్యదర్శి ఎల్లబోయిన జంపయ్య పొనక కోటేశ్వరరావు, ఆరెం కిషిందర్, బంగారు కృష్ణ, ఊకే రామ్మూర్తి, జార సాగర్, వర్స బాబురావు, చుంచు రమంజలి, కోర్స పాపారావు, చుంచ వెంకన్న, గోతపెల్లి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నారై రాజేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం : రావుల కిషన్ రెడ్డి



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

ప్రవస భారతీయుడు చర్లపాలెం ముద్దుబిడ్డ హనుమాన్ల రాజేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా మండలంలోని హరిపిరాల గ్రామంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల కిషన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్లపాలెం గ్రామానికి చెందిన హనుమాన్ల రాజేందర్ రెడ్డి నియోజకవర్గ ప్రజల కోసం తొర్రూర్‌లో 100 పడకల ఆసుపత్రి, ఎంజీఎంలో వేల రూపాయల విలువైన పరికరాలను అందజేశారని, జిల్లా ప్రజలకు, గ్రామాల్లోని పాఠశాలల భవనాల నిర్మాణానికి తన వంతు సహకారాన్ని అందించారని, ఆయన జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ, పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి హాజరవుతారని, మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

కాంగ్రెస్ ఫ్లెక్సీలను తగలబెట్టిన దుండగులు



నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలంలో పలు గ్రామాల్లో రాజకీయ రగడ రగులుతోంది. బురహాన్‌పురం గ్రామంలో న్యూ ఇయర్ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని గుర్తు తెలియని దుండగులు చించివేసి తగలబెట్టిన సంఘటన మంగళవారం జరిగింది. సోమవారం జనవరి ఒకటిన గ్రామంలో వివిధ సెంటర్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయగా, మంగళవారం ఉదయం చినిగిపోయి తగలబడి ఉన్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా ఈ పని ఎవరు చేశారని నేది ఇంకా నిర్ధారించలేకపోతున్నారు. కానీ ఇటీవల కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఎమ్మెల్యేగా గెలవడం ఈ గ్రామంలో మెజార్టీ ఓట్లు కాంగ్రెస్‌కు రావడం పట్ల బీఆర్ఎస్ నేతలకు మింగుడు పడటం లేదనేది సమాచారం. దీంతో గత కొంతకాలంగా గ్రామంలో విస్తృతంగా చర్చ జరుగుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

రానున్న కాలంలో సర్పంచ్ ఎన్నికలకు సిద్ధమవుతున్న సందర్భంగా రాజకీయ రగడ మొదలవుతుందని పలువురు భావిస్తున్నారు. సీఎం, ఎమ్మెల్యే ఫోటోలతో ముద్రించిన ఫ్లెక్సీని తగలబెట్టిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట వెంకటరెడ్డి, రత్నాకర్ రెడ్డి, ఐలు మల్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

లక్ష్మీ సేవలు అమూల్యమైనవి : మురళీధర్



తొర్రూరు : తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్టు ఉద్యోగిగా పని చేసిన లక్ష్మి సేవలు అభినందనీయమని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖఅధికారి డాక్టర్ మురళీధర్ అన్నారు. మంగళవారం కానీ పదవీ విరమణ చేసిన సందర్భంగా సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ గుండాల మురళిధర్ మాట్లాడుతూ ఉద్యోగికి పదోన్నతి, పదవీ విరమణ సహజమన్నారు. డాక్టర్ మీరజ్ మాట్లాడుతూ లక్ష్మి ఆరోగ్యంగా సంతోషంగా శేష జీవితం కుటుంబంతో గడపాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు నిరంజని, జ్వలిత, ప్రియాంక, నందిన దేవి, సిబ్బంది, ఆఫీసర్లు సుగుణ, శ్రీదేవి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని వడిచర్ల గ్రామ సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద బైకు ట్రాక్టర్ ఢీ కొని యువకుడు మృతి సంఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మరిపెడ బంగ్ల చెందిన కేలోతు నరేష్ హైదరాబాద్ నుంచి మరిపెడ బంగ్లాకు వెళ్లుతున్న క్రమంలో వడ్డిచర్ల శివారులో జనగామ-సూర్యపేట జాతీయరహదారిపై జరిగింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జిల్లా అధికారులకు పోలు రాజు శుభాకాంక్షలు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ములుగు జిల్లా ఉన్నతాధికారులకు టీఎన్జీవోఎస్ జిల్లా కార్యదర్శి పోలురాజు అధికారులను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అడిషనల్ కలెక్టర్ శ్రీజ, రెవెన్యూ కలెక్టర్ టీవీ వేణుగోపాల్, ఎస్పి గౌస్ఆలం, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ విజయభాస్కరరావును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోఎస్ వైస్ ప్రెసిడెంట్ కుమారస్వామి ములుగు యూనిట్ అధ్యక్షులు యుగంధర్ రెడ్డి , కార్యదర్శి ప్రదీప్, రాంగోపాల్, శ్రీధర్‌రావ్, జాయింట్ సెక్రటరీ, మహిళ విభాగం అధ్యక్షురాలు ఎం చైతన్య, కార్యదర్శి మేఘన, జాయింట్ సెక్రెటరీ జి రమాదేవి,సరిత జేసింత, శ్రీవాణి, వర్షా ప్రన్యూష,లక్ష్మి అనుష, స్రవంతి, కవిత సౌమ్య రెడ్డి, ఇందిరా, వి కవిత, రాంగోపాల్, స్వామి కుమారస్వామి, యూనియన్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.





ప్రజా పాలనకు పోటెత్తిన ప్రజలు

- **మొదటి రోజు 2824 దరఖాస్తులు**

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమానికి మండల కేంద్రం నుండి ప్రజలు పోటెత్తారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ప్రజాపాలనలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల పథకానికి దరఖాస్తులను స్వీకరించారు. పాఠశాల మైదానంలో 28 కౌంటర్లను అధికారులు ఏర్పాటు చేశారు. మొదటి రోజులో భాగంగా 2824 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం మరో రెండు రోజుల పాటు జరుగనుంది. చాలా మంది ప్రజలకు రేషన్ కార్డులు లేకపోవడంతో రేషన్ కార్డుల కోసం 538 మంది దరఖాస్తులు చేసుకున్నారు. కాగా తహసీల్దార్ సృజన్, ఎంపీడీఓ కుమార్, ఆర్ఐ శ్రీనివాస్, సర్పంచ్ ఈసం రామ్మూర్తి, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, ఏఓ వేణుగోపాల్ ఆధ్వర్యంలో పర్యవేక్షణ కొనసాగింది . ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లలో రెవెన్యూ సిబ్బంది, ప్రభుత్వ టీచర్లు, అంగన్‌వాడీ టీచర్లు, జీపీ సిబ్బంది పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో సీఆర్‌పీఎఫ్, సివిల్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు కావాల్సిన వసతులను సమకూర్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి ఆరు గ్యారెంటీలను పొందటానికి అర్హులైన లబ్ధిదారులు ఏటూరునాగారం మరో రెండు రోజులు జరిగే ప్రజాపాలనలో దరఖాస్తులను అందజేయాలని జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ అన్నారు. ప్రజాపాలనకు ఆమె హాజరై దరఖాస్తులను స్వీకరించారు.

చేయూతనిచ్చిన కాంగ్రెస్ నాయకులు

ప్రజాపాలనతో దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షుడు రఘు, తదితర నాయకులు అక్కడ చేరుకొని ప్రజలకు దరఖాస్తులను పూర్తి చేసి కౌంటర్లలో అందింప చేశారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా కాంగ్రెస్ నాయకులు ప్రజలకు అండగా నిలిచారు.



శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలి

- **జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

నవతెలంగాణ-భూపాలపల్లి

సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు డిస్ట్రిక్ట్ గార్డ్ పోలీసు సిబ్బంది పాటు పడాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి శ్రీ కిరణ్ ఖరే సూచించారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలిసు దర్బార్ నిర్వహించి, సిబ్బంది సమస్యలు తెలుసుకుని, ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డిస్ట్రిక్ట్ గార్డ్ సిబ్బంది పరిస్థితులకు అనుగుణంగా వత్తి నైపుణ్యాలను పెంపొందించుకుని, క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు. జిల్లాలో సంభవించిన వరదల్లో, ఎన్నికల్లో ఇతర బందోబస్తు విధుల్లో డిస్ట్రిక్ట్ గార్డ్ పోలీసుల పనితీరు అభిందనియమని ఎస్పి పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో నూతన సంవత్సరంలో సమర్ధవంతంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ. నరేష్ కుమార్, ఎ.ఆర్ అదనపు ఎస్పీ వి శ్రీనివాస్, ఇనిస్పెక్టర్లు, సూర్య ప్రకాశ్, రాజేశ్వర్ రావు, రత్నం, శ్రీకాంత్, సీసీ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.



ఎలాంటి ఇబ్బందులు తలెత్తొద్దు : అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు ఇచ్చేందుకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ అన్నారు. మంగళవారం మండలంలోని పసర గ్రామ పంచాయతీలో కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని అడిషనల్ కలెక్టర్ శ్రీజ పరిశీలించారు. ఈ సందర్భంగా దరఖాస్తులు ఇచ్చేందుకు వచ్చిన ప్రజలను ప్రజా పాలన కార్యక్రమం పట్ల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులు నింపేందుకు అవసరమైతే హెల్ప్ డెస్క్ సహాయం తీసుకోవాలని సూచించారు. అధికారుల పనితీరు ప్రజలతో వారి ప్రవర్తన తదితర వివరాలను దరఖాస్తుదారులను అడిగి తెలుసుకున్నారు. ఈనెల 6వరకు సమయం ఉన్నందున తొందర పడి సమాచారం పూర్తిగా లేకుండా దరఖాస్తులు సమర్పించొద్దని ప్రజలకు సూచించారు. పలు దరఖాస్తులను అధికారుల దగ్గర నుండి తీసుకొని పరిశీలించారు. దరఖాస్తుదారులతో స్నేహపూర్వకంగా మర్యాదతో గౌరవంతో వ్యవహరించాలని, వారి అనుమానాలకు తావు లేకుండా సమాధానాలు ఇస్తూ దరఖాస్తులను స్వీకరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పరిపాలన అధికారులు పాల్గొన్నారు.

ప్రజా పాలన దరఖాస్తు కేంద్రాలను డీఎల్పీవో సందర్శన

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో కొనసాగుతున్న ప్రజా పాలన దరఖాస్తు కేంద్రాన్ని డీఎల్పీఓ సుధీర్ మంగళవారం సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు.రెండు చోట్ల ఆరు కౌంటర్ల ద్వారా గ్యారెంటీ పథకాల లబ్ధికి దరఖాస్తులు స్వీకరిస్తామని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. జనవరి 6 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని డీఎల్పీఓ సుదీర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవీంద్రనాథ్, ఎంపీఓ ప్రసాద్, భగీరథ ఏఈ వినయ్, గ్రామ కార్యదర్శి సమ్మయ్య, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎం లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పూర్తయ్యేందుకు పటిష్ఠ కార్యాచరణ

- **ప్రారంభించిన పనులు పూర్తి చేయాలి**
- **జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

నవతెలంగాణ-భూపాలపల్లి





ప్రజల సౌకర్యార్థం చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయ్యేందుకు పటిష్ఠ కార్యాచరణ అమలు చేయాలని, అందుబాటులో ఉన్న నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులకు సూచించారు. మంగళవారం కాటారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో భూపాలపల్లి జిల్లా పరిధి మంథని అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 5 మండలాలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ... మంథని అసెంబ్లీ నియోజకవర్గం పరిధి మండలాల్లో సీడీపీ, డీఎంఎఫ్‌టీ, ఎస్‌డిఎఫ్, నీతి ఆయోగ్ కింద అభివృద్ధి పనులకు మంజూరైన నిధులు సంపూర్ణంగా వినియోగించుకొని పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. గ్రామాలలో పనులు ప్రారంభించి పెండింగ్ అభివృద్ధి పనులను గుర్తించి పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మిగిలిన అభివృద్ధి పనులను ప్రారంభించి రెండు, మూడు నెలలో పూర్తి చేసేలా కార్యాచరణ అమలు చేయాలని ఆదేశించారు. పూర్తి చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి యూసీలను సకాలంలో సమర్పించాలని తెలిపారు. మంథని అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 5 మండలాల్లో 2020-22కు చెందిన సిడిపి పెండింగ్ పనులు పూర్తిచేసి యూసీలో ఎంబీ రికార్డులు సమర్పించాలని ఆదేశించారు. స్థానిక బస్టాండ్‌లో మౌలిక వసతులు, ఓపెన్ జిమ్, కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్లు వైకుంఠ ధామాలు మొదలగు పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఎస్‌డిఎఫ్ కింద కాళేశ్వరం ఆలయం వద్ద చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. కాళేశ్వరం ఆలయం వద్ద నిర్మించిన భవనంలో గదులకు విద్యుత్ సౌకర్యం, సెప్టిక్ ట్యాంక్ మొదలగు సౌకర్యాలు కల్పించి ఉపయోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మంథని అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు తీసుకుంటున్న చర్యలను మీడియాకు వివరించారు. సర్వే నెంబర్ 418, 501 లో భూ సమస్యలు పరిష్కరించి త్వరలో 200 మంది రైతులకు పట్టా పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తామని అన్నారు.

అతిథి గృహాలను వాడుకలోకి తీసుకురావాలి

మహాదేవపూర్ : మహాదేవపూర్ మండల కేంద్రంలో ఉన్న ఐబీ, ఆర్‌అండ్‌బీ అతిథి గృహాలను రెండు నెలల్లో వాడుకలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా ఆదేశించారు. మహాదేవపూర్ మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న ఐబీ. ఆర్‌అండ్‌బీ అతిథి గృహాలను పరిశీలించారు. భవనాల మరమ్మత్తులు, పెయింటింగ్, విద్యుత్ సరఫరా, టాయిలెట్స్, ఫర్నిచర్ మొదలగు పనులకు అయ్యే అంచనా ఖర్చు వివరాల ప్రతిపాదనలు త్వరితగతిన సమర్పించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.

ఆస్పత్రిని అందుబాటులోకి తీసుకురావాలి

పలిమెల : పలిమెల మండలానికి నూతనంగా మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రజలకు తొరతగతిన అందుబాటులోకి తీసుకుని వచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులకు సూచించారు. మంగళవారం పలిమెల మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం కోసం మండల కేంద్రంలోని గ్రామకంఠంలో ఎంపిక చేసిన భూమిని పరిశీలించారు. పలిమెల మండలానికి ప్రభుత్వం నూతనంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేసిందని, దీన్ని ఏర్పాటు చేయడానికి మండల కేంద్రంలోని గ్రామకంఠంలో ఎకరం భూమిని గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి సంబంధించి టెండర్ల ప్రక్రియ త్వరలో పిలుస్తామని, పలిమెల మండల ప్రజలు వైద్యం కోసం అంబటి పెల్లి మహాదేవపూర్ వెళ్లాల్సిన అవసరం లేదని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం పూర్తయితే ఇక్కడే నాణ్యమైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు. మండలంలో రూ.70 లక్షలతో మండల కార్యాలయాల కాంప్లెక్స్ భవనాలు నిర్మించి ప్రభుత్వ కార్యాలయాలను ఇక్కడ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం కేజీబీవీ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం చేసి విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని అధికారులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు ఫిజిక్స్ పాఠాలు బోధించారు. హాస్టల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.

ఆయా కార్యక్రమాల్లో కలెక్టర్ వెంట కాటారం ఆర్డీఓ డాక్టర్ నారాయణ, మహా ముత్తారం జెడ్పీటీసీ శారద,







మహాదేవపూర్ జెడ్పీటీసీ గుడాల అరుణ, మల్హర్ మండల జెడ్పీటీసీ కమల, ఎంపీపీలు రాణీ బాయి, మల్హర్‌రావు, తహసీల్దార్ లక్ష్మీరాజ్యం, ఎంపీడీఓ రవీంద్రనాథ్, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులు, డీఎంహెచ్ఓ మధుసూదన్, డీఈఓ రామ్‌కుమార్, పలిమెల ఎంపీపీ కే. బుచ్చక్క, సర్పంచులు జే పుష్పలత, శ్రీను ఉన్నారు

పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి

- **ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సెగ్గంపల్లి లో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యనారాయణరావు పాల్గొని లబ్దిదారులనుండి 6 గ్యారంటీ పథకాల దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని నెరవేర్చేందుకు ముందుకు సాగుతుందన్నారు. ఆరు గ్యారంటీల పథకంలో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీని 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు.మిగతా పథకాలను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని ముందుకు తీసుకువచ్చిందన్నారు. ఈ మేరకు అధికారులు ప్రజల వద్దకు వెళ్లి గ్రామ గ్రామాన ఆరు గ్యారంటీల పథకం దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని చెప్పారు. ఈ పథకాలతో పేదలందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో వికలాంగులకు రూ.6000 పింఛన్, మహిళలకు రూ.2500, రైతుబంధు రూ.15000 అందిజేస్తామని అన్నారు.

అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

చిట్యాల : నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని చల్లగరిగ గ్రామంలో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులనుండి గ్యారంటీ పథకాల దరఖాస్తులను స్వీకరించారు. అధికారులు ప్రజల వద్దకు వెళ్లి గ్రామ గ్రామాన ఆరు గ్యారంటీల దరఖాస్తులను స్వీకరిస్తారని చెప్పారు. ఈ పథకాలతో పేదలందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. వడ్ల కొనుగోళ్లలోనూ అవినీతిని అరికట్టి, రైతుల వద్ద ఎలాంటి దోపిడీ లేకుండా చర్యలు చేపట్టామన్నారు. ధరణిని రద్దుచేసి, భూమాత అందుబాటులోకి తెస్తామని అన్నారు. అర్హులైన రైతులకు పట్టాలు అందజేసి, రైతు బంధు, రైతు బీమా వర్తించేలా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ దవఖానాల్లో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించి మెరుగైన వైద్యం అందిస్తామని అన్నారు.

ప్రభుత్వ పథకాలు అందించేందుకు ప్రజా పాలన

మొగుళ్ళపల్లి : అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం మండలంలోని ఆకినపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ మెట్టు వనమాల అధ్యక్షతన జరిగిన ప్రజా పాలన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాజకీయాలకతీతంగా ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలను అందజేస్తామని తెలిపారు. ప్రతి మండలానికి ప్రత్యేక అధికారి నియమించి ప్రజా పాలన కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రభుత్వ పథకాల అమలు ఎవరి పైరవీలతో కాదని, కేవలం ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ఆధారంగా లబ్దిదార్ల ఎంపిక జరుగుతుందని, దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి మిగులు రాష్ట్రంగా ఉందని నేడు అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత గత పాలకులదన్నారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం సేవకుడిగా పనిచేస్తానని తెలిపారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన 38మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు.

ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈవో విజయలక్ష్మి, మున్సిపల్







చైర్ పర్సన్ వెంకటరాణి సిద్దు, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, రవీందర్‌గౌడ్ రేణుక సరోజన, రజిత శ్రీనివాస్, ఎంపీడీవో రామయ్య, ఎంపీపీ దావు వినోద, సర్పంచ్ కర్రె మంజుల, నాయకులు కామిడి రత్నాకర్ రెడ్డి, గూట్ల తిరుపతి, ముకిరాల మధువంశీకృష్ణ, కర్రె అశోక్‌రెడ్డి, నంది కొండ రవీందర్ రెడ్డి, ఉపసర్పంచ్ సంగ గౌతమి స్పెషల్ ఆఫీసర్ సునీత, తహశీల్దార్ సునీత, ఎంపీడీఓ కృష్ణవేణి, ఎంపీటీసీ రాజేశ్వరి, ఏపీఓ రాము, పంచాయతీ కార్యదర్శి మంజుల, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు ఉన్నారు.



ప్రశ్నించే గొంతుక 'నవతెలంగాణ' దినపత్రిక

- **తహసీల్దార్ తోట రవీందర్**
- **నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ**

నవతెలంగాణ-తాడ్వాయి

నిరంతరం ప్రజా సమస్యలపై వార్తలను ప్రచురించే దినపత్రిక 'నవతెలంగాణ దినపత్రిక' అని స్థానిక తహసీల్దార్ తోట రవీందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో వివిధ పార్టీల నాయకులతో కలిసి నవతెలంగాణ 2024 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ తోట రవీందర్, పీఏసీఎస్ డైరెక్టర్లు యానాల సిద్ధిరెడ్డి, కాయితి లింగచారి మాట్లాడుతూ పత్రికలో ఉన్నది ఉన్నట్టుగా నికచ్చితంగా వార్తలు రాసే ఏకైక పత్రిక నవ తెలంగాణ దినపత్రిక అని అన్నారు. ప్రతి నిత్యం ప్రజా సమస్యలపై, ప్రజల సమస్యలు వెలికితీసే దినపత్రిక అని కొనియాడారు. నిజాన్ని నిర్భయంగా రాయడంలో నవ తెలంగాణ ముందుంటుందని అన్నారు. కార్మిక, కర్షక, శ్రామిక, రైతుల, పేదల, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నవతెలంగాణ పత్రిక నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. గత ఏడాది మంచి చెడులను విస్మరించి కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ కొమరం రామారావు, యానాల సిద్ధిరెడ్డి, కాయితి లింగచారి, ఎం ఆర్ ఐ దేగల సాంబయ్య, ఐకెపి సిసి పూనెం నర్సింలు, సహకార బ్యాంక్ క్లర్క్ తేనె కుంట్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



'నవ తెలంగాణ' ప్రజల గొంతుక

- **తహసీల్దార్ బైరి వీరస్వామి**

నవతెలంగాణ-మంగపేట

ప్రజా సమస్యలను ప్రపంచానికి తెలియజేస్తున్న నవ తెలంగాణ దిన పత్రిక ప్రజల గొంతుకగా మారిందని తహశీల్దార్ భైరి వీరస్వామి అన్నారు. మంగళవారం ఆయన నవ తెలంగాణ 2024 నూతన సవంత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేసే పత్రికల్లో నవ తెలంగాణ ముందు వరుసలో ఉంటుందని అన్నారు. సమకాలీన ప్రజా సమస్యలను అధికారుల దష్టికి తీసుకువస్తూ, కార్మికుల, శ్రామికుల పక్షాన నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ.కుమారస్వామి, జూనియర్ అసిస్టెంట్ గుండెబోయిన నందకిశోర్ కార్యాలయ సిబ్బందిబిపాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రజాపాలన



నవతెలంగాణ-మంగపేట

ఆరు గ్యారెంటీ పథకాల అభయహస్తం అమలులో భాగంగా ప్రారంభించిన ప్రజాపాలన కార్యక్రమం మండలంలో కొనసాగుతుంది. మంగళవారం మండలంలోని చెరుపల్లి, బోరునర్సాపురం, నరసింహసాగర్ గ్రామాలలో ఆయా గ్రామాలకు కేటాయించబడ్డ ప్రత్యేకాధికారులు, ప్రజాపాలన ఇంచార్జీలు, పంచాయతీ కార్యదర్శులు, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి తులా రవి, తహశీల్దార్ భైరి వీరస్వామి,ఎంపిఓ.మంతిని మమత, ఆర్ఐ.కుమారస్వామి, జూనియర్ అసిస్టెంట్ నందకిశోర్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షలు

- ఐటీడీఏ పీఓ అంకిత్, అదనపు కలెక్టర్లు పి శ్రీజ, డి వేణుగోపాల్

నవతెలంగాణ - ములుగు

నూతన సంవత్సరం సందర్భంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు, జిల్లా ప్రజలకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లో ఆంగ్ల సంవత్సరాది నూతన సంవత్సరం 2024 సందర్భంగా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాలు, జిల్లా పాలన అధికారులకు కలెక్టర్‌కు శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో మనం జిల్లాలో ప్లాస్టిక్ వినియోగం నిషేధించడంతోపాటు, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని ఇండ్లలో, కార్యాలయాల్లో, మార్కెట్లో తగ్గించాలని ఆమే తెలిపారు. జిల్లా అధికారులు ఎవరు కూడా ప్లాస్టిక్‌ను వినియోగించకూడదని అన్నారు. 2024 నూతన సంవత్సరంలో అందరూ ఆదర్శంగా నిలవాలని, ఆ దిశగా అందరూ కృషి చేయాలని అన్నారు. ఫిబ్రవరిలో జరిగే మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టి జాతర పూర్తి చేసేందుకు అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధుల సమన్వయంతో విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.



ప్రజా పాలన 4వ రోజు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ- తాడ్వాయి

రెండు రోజుల విరామం తర్వాత ప్రజాపాలన కార్యక్రమం మళ్ళీ (మంగళవారం) నేటి నుంచి ముమ్మరంగా కొనసాగింది. మండలంలో కామారం (పిటి), 174, మేడారం 406, పంబాపూర్ 207, లింగాల, కొడిశెల గ్రామాలలో దరఖాస్తులు స్వీకరించారు. ఉదయం నుండే వినతులు ప్రారంభమై బారులు తీరారు. 28 తేదీన ప్రారంభమైన ఈ కార్యక్రమం న్యూ ఇయర్ సందర్భంగా రెండు రోజుల విరామం ఏర్పడింది. ఈ క్రమంలో రెండు రోజుల గ్రామం తర్వాత నేడు 8 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ముమ్మరంగా సాగింది. మండలంలో స్థానిక తాసిల్దార్ తోట రవీందర్, మండల ప్రత్యేక అధికారి జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, ఎంపిఓ జాల శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో వినతులు స్వీకరించారు.

పంటల బీమాపై రైతుల్లో చిగురిస్తున్న ఆశలు ?

- పథకానికి ప్రభుత్వం కసరత్తు

నవతెలంగాణ-మల్హర్‌రావు

వచ్చే ఖరీఫ్ నుంచి పంటల బీమా పథకాన్ని ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోన్నట్టుగా తెలుస్తోంది. దీంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా అమలు చేసే యోచనలో ఉన్నట్లుగా తెలుస్తోంది. ఖరీఫ్,రబీ పంటల సమయాల్లో మండలంలోని తాడిచెర్ల, వళ్లెంకుంట,మల్లారం, కుంబంపల్లి, పివినగర్,కొండంపేట,రావులపల్లి తదితర మానేరు పరివాహక ప్రాంతాల్లో ఏటా వేల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లుతోంది. గతంలో ఈ పథకం అమలులో ఉండగా గత ప్రభుత్వం 2020 నుంచి వైదొలిగించిన విషయం విదితమే.



ఈ క్రమంలో ప్రకతి వైపరీత్యాల కారణంగా చేతికొచ్చిన పంటలు కళ్ళముందే నష్టపోయిన రైతులకు పరిహారం అందని పరిస్థితి.అయితే ఇటీవల కొలువుదిరిన కొత్త ప్రభుత్వం రైతు యూనిట్ గా పంట బీమా పథకం అమలుకు యోచిస్తుండడం గమనార్హం. ఏటా అకాల వర్షాలు,వడగండ్ల వానలతో చేతికొచ్చిన పంటలు నష్టపోవాల్సి రావడం మండల రైతులకు వపరిపాటిగా మారింది.మండలంలో అత్యధికంగా సాగు చేసే పత్తి,మిర్చి,వరి పంటలపై బీమా చేసుకున్న వారికి కొంత ఆలస్యంగానైనా పరిహారం అందింది. 2017 నుంచి 2020 వరకు ఆర్థికంగా రైతులు కొంత లబ్ధి పొందారు.అయితే గత ప్రభుత్వం 2020లో పంట బీమా నుంచి వైదోలగడం రైతులకు శాపంగా మారింది. మండలంలో 2020-21లో 3,467 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. 2021-22లో 4,256 ఎకరాల్లో, 2022-23లో 3,789 ఏకరాల్లో పంట లు దెబ్బతిన్నాయి.అయితే బీమా పథకం లేకపోవ డంతో రైతులకు పరిహారం అందని పరిస్థితి.

ప్రతిభావంతులకు అండగా డీఎన్‌ఆర్ ట్రస్ట్...

- ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రతాప్ రెడ్డి
- పేద ఐఐటీ సివిల్ విద్యార్థికి ల్యాప్‌టాప్ అందజేత

నవతెలంగాణ - ములుగు

ప్రతిభావంతులకి డిఎన్ఆర్ ట్రస్ట్ అండగా వుంటుందనీ ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రతాప్ రెడ్డి తెలిపారు. జెడ్ పిహెచ్ఎస్ అబ్బాపుర్ పాఠశాల ఆవరణం లో ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ అధ్యక్షతన మంగళవారం ఆబ్బాపుర్ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి కలువల యువరాజు ఐఐటి భువనేశ్వర్ లో సివిల్ ఇంజనీరింగ్ చదువు తున్న విద్యార్థి కీ డిఎస్అర్ ట్రస్ట్ అధినేత దొడ్డా ప్రతాప్ రెడ్డి లాప్ టాప్ ను అందించారు.అదేవిధంగా అబ్బాపుర్ ఉన్నత పాఠశాల కు చెందిన గణిత ఉపాధ్యాయుడు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అయిన కందాల రామయ్య కీ వారు



చేస్తున్న విద్యా సంబంధ పరిశోధనలు, రచనా కార్యక్రమాలకి ఉపయుక్తంగా ఉండేందుకు లాప్ టాప్ అందజేశారు. ఈ సదర్భంగా డిఎస్అర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు దొడ్డ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ములుగు ప్రాంతం లో ప్రతిభా వంతులైన పేద విద్యార్థుల ఉన్నత విద్యకు ట్రస్ట్ వెన్ను దన్నుగా ఉంటూ అండగా నిలుస్తుందని, ములుగు ప్రాంతంలో అందరి సహకారంతో విద్య, గ్రామీణ అభివద్ధి సంబధిత సేవలు అందిస్తామని అన్నారు. ప్రధానోధ్యాయులు గుండా భాస్కర్ మాట్లాడుతు పేద విద్యార్థుల విద్యాభివద్ధికి డి ఎస్అర్ సేవలు అభినందనీయం అనీ అన్నారు. గ్రామ సర్పంచ్ గండి కల్పనా కుమార్ మాట్లాడుతూ అబ్బాపూర్ పేద విద్యార్థి కి ల్యాబ్ టాప్ అంద జేసీ, చేయూత నిచ్చి డిఎస్అర్ ట్రస్ట్ వారు స్ఫూర్తి దాయకంగా నిలిచారని, వారి సేవలు అభినందనీయం అనీ అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్అర్ ట్రస్ట్ సలహా దారు సైకం శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్థులు గండి కుమార్, కలువల భద్రయ్య, అకుతోట చంద్ర మౌళి, బూస పరనేష్,ఉపాధ్యాయులు హనుమాన్, సురేందర్, పాపిరెడ్డి, రవీందర్ శ్రీధర్, పరిమళ, శ్రీదేవి, జ్యోతిలి పాల్గొన్నారు.అబ్బాపూర్ పేద విద్యార్థి- కలువల యువరాజ్ కి సహాయాన్ని అందించిన డిఎస్అర్ ట్రస్ట్ వారికీ తల్లిదండ్రులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు.



సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక..

- మండల అధ్యక్షుడుగా కుమార్ యాదవ్
- ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా అధ్యక్షుడు

నవతెలంగాణ-మల్హర్‌రావు

సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక (ఆర్టీఐ) మండల అధ్యక్షుడుగా తాడిచెర్ల గ్రామానికి చింతల కుమార్ యాదవ్ ను నియామకం చేసినట్లుగా సమాచార హక్కు చట్టం భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసి నియమక పత్రాన్ని అందజేశారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక కతజ్ఞతలు కుమార్ యాదవ్ తెలిపారు.అవినీతి నిర్మూలన, పాలన పారదర్శకత పెంచడానికి ఈ చట్టం దోహదపడుతుందని జిల్లా అధ్యక్షుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మండల యుగంధర్ గౌడ్,కార్యవర్గ సభ్యుడు పోచయ్య, రాజు,వేణు చారి,బండి సుధాకర్, శనిగల లక్ష్మన్,చొప్పరి రాజయ్య పాల్గొన్నారు.



కొనసాగుతున్న ప్రజాపాలన

నాలుగవ రోజు 2,313 దరఖాస్తులు స్వీకరణ

నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభమైన నేపథ్యంలో మండలంలో నాలుగవ రోజు మంగళవారం కొనసాగింది.మండలంలోని రుద్రారం, కొండంపేట,దుబ్బపేట, మల్లంపల్లి, చిన్నతూండ్ల, ఇప్పలపల్లి, అడ్వాలపల్లి, తాడిచెర్ల,ఎడ్లపల్లి,కొయ్యూర్, వళ్లెంకుంట,పెద్దతూండ గ్రామాల్లో మొత్తం 2,313 దరఖాస్తులు లబ్ధిదారుల నుంచి కౌస్త్రటర్ నిర్వాహకులు స్వీకరించారు. ఎంపిపి చింతలపల్లి మలహాల్‌రావు హాజరై మాట్లాడారు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయబోతున్న ఆరు గ్యారంటీల పథకాలైన మహాలక్ష్మీ, రైతు భరోసా,గహజ్యోతి,ఇందిరమ్మ ఇండ్లు,చేయూత, ఆహార భద్రత పథకాలకు దరఖాస్తులు ఎక్కువగా వస్తున్నట్లుగా తెలిపేరు.ఈ కార్యక్ర మంలో వైస్ ఎంపీపీ బడితేల స్వరూప రాజయ్య, మండల స్పెషల్ అధికారి అవినాష్,ఎంపిడిఓ నరసింహమూర్తి,జెడ్పిటిసి కోమల, తహశీల్దార్ శ్రీనివాస్, కొయ్యూర్ ఎస్ఐ నరేశ్, ఎంపిటిసి ఏనుగు నాగరాని, సర్పంచ్ గోనె పద్మ శ్రీనివాసరావు, ఆయా గ్రామాల స్పెషల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజలు పాల్గొన్నారు.



మోడీ ప్రభుత్వ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మంగళవారం యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వ హామీ నూతన సంవత్సరం-2024 క్యాలెండర్‌ను సర్పంచ్ శ్రీపతిబాపు ఆవిష్కరించారు. దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం డిజిటల్ అక్షరాస్యత పై చేసిన వివిధ కార్యక్రమాలను గ్రామ గ్రామాన ప్రచారం చేయనున్నామని యూనియన్ బ్యాంక్ అధికారులు తెలిపారు.



ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

- సింగల్ విండో చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి

నవతెలంగాణ-మహాదేవపూర్

ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని సింగల్ విండో చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి అన్నారు. మంగళవారం మహాదేవపూర్, కాళేశ్వరం, ఏడపల్లి గ్రామాలలో ప్రజా పాలన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రారంభమైందని అన్నారు. ప్రభుత్వ పథకాల లబ్ధి కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలు, మీ సేవలు, అధికారుల చుట్టూ తిరగకుండా, ప్రభుత్వమే ప్రజల ముందుకు వచ్చి రూపాయి ఖర్చు లేకుండా అప్లికేషన్‌లు తీసుకునే నూతన ఒరవడిని ప్రారంభించామని అన్నారు. ఇందిరమ్మ రాజ్యమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చి నందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలలో ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీని రూ.10లక్షలకు పెంచామని గుర్తు చేశారు. రేషన్ కార్డు లేకపోయినా గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం ఎంపీటీసీ మమతా నాగరాజు, మహాదేవపూర్ మాజీ ఉపసర్పంచ్ షాహిన్ ఉల్లా ఖాన్, ఎడపల్లి మాజీ ఉపసర్పంచ్ సాంబయ్య, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



అక్షింతల వితరణ పండుగలా నిర్వహించాలి

- విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందాల చందర్ బాబు

నవతెలంగాణ-గణపురం

శ్రీరామ జన్మభూమి పూజిత అక్షింతల వితరణ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో పండుగలా నిర్వహించాలని జనవరి 1 నుండి 15వ తేదీ వరకు గణపురం మండలం లోని ప్రతి గ్రామంలోని ప్రతి కుటుంబానికి శ్రీ రామ పూజిత అక్షింతల వితరణ కార్యక్రమం ఉంటుందని విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందాల చందర్ బాబు తెలియజేశారు. మంగళవారం గణపురం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనవరి 22న అయోధ్య శ్రీరామ జన్మభూమిలో నిర్మిస్తున్న నూతన మందిరం గర్భగుడిలో బాల రాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరుగుతుందని అనానరు. మండలంలో సమీప దేవాలయంలో భజన కీర్తనలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో బండారి శంకర్ (సమ్యోజక్) భటిక స్వామి, మదాసు మొగిలి గౌడ్, తాల్లపల్లీ గోవర్ధన్ గౌడ్, వొల్లాల సుదర్శన్ గౌడ్ మోటపోతుల రాజన్న గౌడ్, మాడాసు అర్జున్ గౌడ్, బూర రాజగోపాల్ గౌడ్, సోమ దామోదర్, మూల శ్రీను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అన్నారం గ్రామంలో ప్రజా పాలన...

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామంలో మంగళవారం ప్రజా పాలన దరఖాస్తు కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్ జయశంకర్ జిల్లా ఉపాధ్యక్షులు, అన్నారం ఎంపీటీసీ మంచినీళ్ళ దుర్గయ్య పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇస్తామన్న ఆరు గ్యారంటీ లతో పాటు మేనిఫెస్టో లో పెట్టిన ప్రతి అంశాన్ని అమలు చేస్తుందన్నారు. ప్రజా పాలనలో ప్రతీ ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అన్నారం సర్పంచ్ వేమునూరి రమాదేవి, శేఖర్ రెడ్డి, ఉపసర్పంచ్ దునే సమ్మయ్య, గ్రామ కార్యదర్శి మంజుల , కారోబార్ రవీందర్ రెడ్డి, గ్రామస్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దళితబంధు లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలి

- తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు శ్యాంబాబు

నవతెలంగాణ-మంగపేట



రెండవ విడత దళిత బందు పథకంలో పేర్లు మంజూరు అయిన లబ్ధిదారుల దళితబంధు ఖాతా లలో వెంటనే డబ్బులు జామ చేయా లని తెలంగాణ మాల మహా నాడు ములుగు జిల్లా అధ్య క్షుడు కర్రి శ్యాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ములుగు జిల్లా వ్యాప్తంగా రెండో విడతలో దళిత బందులో పేర్లు వచ్చిన లబ్ధిదారులకు గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారుల నుంచి ఆధార్, కులము, బ్యాంకు అకౌంట్ తీసుకొని వెరిఫి కేషన్ చేసి సంబంధిత బ్యాంకులో దళిత బందుకు జీరో అకౌంట్ కూడ తెరిపించారని ఎంపీడీఓ కార్యాలయంలోను దళిత బందు ఆన్లైన్ ఫోర్టల్ లోను పేర్లు అప్లోడ్ చేసినట్లు పేర్కొన్నారు. లబ్ధిదారులకు సంబంధించిన నగదు జిల్లా కలెక్టర్ అకౌంట్ లో 26.49 కోట్ల రూపాయలు ఉన్నాయని లబ్ధిదారుల అకౌంట్లో డబ్బులు జమ అయ్యే సమయానికి ఎన్నికల కోడ్ వచ్చి నగదు జమా ఆగిపోవడం జరిగిందని అన్నారు. ఆగిపోయిన దళిత బంధు డబ్బులను లబ్ధిదారుల అకౌంట్లో ఇప్పటి వరకు జమ చేయలేదని తక్షణం జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

భోజనం లేకపోతే.. విధులు నిర్వహించేదెలా!

నవతెలంగాణ -మహాముత్తారం



ప్రజా పాలనలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి భోజన వసతి సౌకర్యం కల్పించాలని ఉత్తర తెలంగాణ మాల జేఏసీ కన్వీనర్ పీక కిరణ్ అన్నారు. మంగళవారం మహాముత్తారం మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం ఆరు గంటల దాకా విధులు నిర్వహిస్తూ ప్రజాపాలన కార్యక్రమం విజయవంతం చేస్తున్నారని అన్నారు. కానీ, కొంతమంది అధికారుల అలసత్వం వల్ల కనీస సౌకర్యాలు కల్పించట్లేదన్నారు.దీంతో విధులకు హాజరైన సిబ్బంది ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కొంతమంది వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ప్రజా పాలనలో విధులు నిర్వహిస్తున్నారని, గ్రామ కార్యదర్శులను అడితే ప్రభుత్వం ఎటువంటి బడ్జెట్,పెట్టలేదని బడ్జెట్ లేనిదే సౌకర్యం కల్పించలేమని చెబుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కనీస సౌకర్యాలతో పాటు మధ్యాహ్న భోజనం కల్పించాలని పీక కిరణ్ కోరారు.



మహిళలకు అధిక సీట్లు కేటాయించాలి

- వరంగల్ సీటు కూరాకుల భారతికి ఇవ్వాలి
- తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం నాయకులు

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

అతి త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో మహిళలకు అధిక సీట్లు కేటాయించాలని తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సంఘ నాయకులు సింగారం రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో విజయ్ కుమార్ మాట్లాడుతూ దేశ జనాభాలో సగం మహిళలు ఉన్నా అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని, ప్రస్తుతం మహిళలు చైతన్యమై కదిలారని వారు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. ముఖ్యంగా రాజకీయాలలో స్త్రీల పాత్ర చాలా తక్కువగా ఉన్నందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టిన ప్పటికీ ప్రతిపక్షాల సరైన ఆమోదం పొందలేదు. బిజెపి ప్రభుత్వ హయాంలో మహిళా బిల్లు ప్రవేశపెట్టబడి 34 శాతం రిజర్వేషన్ ప్రతిపక్షాల ఆమోదంతో పొందడం జరిగిందని గుర్తు చేశారు. వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని మహిళా అభ్యర్థులకు ఇవ్వటం కొరకు కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ,ఉన్నత విద్యా వంతురాలు, మాజీ లేబర్ కమిషనర్ గా, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారిణిగా, బడుగు బలహీన వర్గాల ప్రజలకు అనునిత్యం అందుబాటులో వుంటూ అనేక సేవకార్యక్రమాలు చేస్తూ గతంలో వరంగల్, ఖమ్మం, నల్గొండ, ఎమ్మెల్సీగా పోటీచేసిన అనుభవం వున్న కూరాకుల భారతికి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో చందా ప్రసాద్, దొడ్డి పాటి శేఖర్, బరకం రాంమోహన్,పైడిపాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



కాళేశ్వరం గ్రామంలో ప్రజా పాలన..

నవతెలంగాణ-మహాదేవపూర్

మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామంలో ప్రజా పాలన దరఖాస్తు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకారి రాజబాబు పాల్గొని మాట్లాడారు. దరఖాస్తులు ప్రతీ ఒక్కరికీ అధికారులు అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రజల పాలనలో భాగస్వామ్యం కావాలని అన్నారు. మేనిఫెస్టో లో పెట్టిన ప్రతి అంశాన్ని అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని అన్నారు. దరఖాస్తులో పొందుపరిచిన ప్రతి ఒక్క అంశాన్ని చూసి దరఖాస్తును పూర్తి చేసి అధికారులకు ఇవ్వాలని, రశీదు తీసుకొని భద్రపర్చుకోవాలని అన్నారు. దరఖాస్తుతోపాటు ఆధార్, రేషన్ కార్డును పొందుపరచాలన్నారు. రేషన్ కార్డులు లేని వారు నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు కూడా ఇవ్వాలని కోరారు. ప్రతీ ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ఎస్కె తాజొద్దిన్, కాళేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్కే హైదర్, పాల్గొన్నారు.

ప్రజాపాలనలో దరఖాస్తులు సమర్పించిన ఉద్యమ కారులు

నవతెలంగాణ-మల్హర్‌రావు



పజాపాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రమైన తాడి చర్లలోని సుంకరిపల్లె కౌంటర్ కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారులు పోలోజు సత్య నారాయణ, ముడితనపెల్లి ప్రభాకర్, చొప్పరి రాజేందర్, షేక్ చాంద్ పాషా, సమ్మయ్య, ఆకుల సదానందం, ముద్రవేణి కిష్టయ్య, గుంటుకు వసంతలు దరఖాస్తు సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫేస్టోలో ప్రవేశ పెట్టిన ఉద్యమ కారుల 250 గజాల ఇంటి స్థలం పథకానికి దరఖాస్తు చేసుకున్నట్లుగా తెలిపారు.తెలంగాణ ఉద్యమ కారులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి మానిఫేస్టోలో పొందుపర్చినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ఉద్యమ కారులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

కేటీఆర్‌ను కలిసిన పుట్ట మధుకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు /మహాదేవపూర్

సిరిసిల్ల ఎమ్మెల్యే, మాజీమంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ హైదరాబాద్ తెలంగాణ భవన్ లో పెద్దపల్లి జెడ్పి చైర్మన్,బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జి పుట్ట మదుకర్ మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు.ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి మొక్కను బహుమతిగా అందజేశారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులపై చర్చించారు.ఓటమిపై ఆందోళన చెందవద్దని,గతంలో కంటే రెండింతలు ప్రజాసేవలో ఉండాలని కెటిఆర్ పుట్టకు సూచించారు.



సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో....
రగ్గులు పంపిణీ : జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని నిరుపేదలకు, గణపురం మండలం కర్కపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల పేరెంట్స్‌కు రగ్గులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రగ్గులతోపాటు స్వీట్స్, విభూది ప్యాకెట్, సత్య సాయి ఫోటో పంపిణీ చేయడం జరిగిందని సత్యసాయి సేవా సమితి జయశంకర్ జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వి ఉమా మహేశ్వరరావు, అనిల్ కుమార్, రాగూర్, నిశాంత్, భవేశ్, అనిరుధ్, రాజ సమ్మయ్య, సతీష్, పద్మ తదితరులు పాల్గొన్నారు.





యువతకు ఆదర్శం సబ్ రిజిస్ట్రార్ తస్లీమా

- ఘనంగా సబ్ రిజిస్ట్రార్ తస్లీమా జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - ములుగు

సమ సమాజ శ్రేయస్సు నిరంతరం కృషి చేస్తూ, అన్నదాతల ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పటానికి సెలవు దినాల్లో వ్యవసాయ పనులు చేస్తూ నేటితరం యువతకు తస్లీమా మహ్మద్ ఆదర్శంగా నిలుస్తున్నారని సర్వర్ ఫౌండేషన్, తస్లీమా అభిమాన సైన్యం సభ్యులు అన్నారు. సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ వ్యస్థాపకులు, సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ జన్మదిన వేడుకలు సర్వర్ ఫౌండేషన్, తస్లీమా అభిమాన సైన్యం సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు, వెంకటాపూర్ మండలం లోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి, మైనారిటీ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులచే కేక్ కట్ చేసి శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం తస్లీమా అభిమాన సైన్యం సభ్యులు మాట్లాడుతూ ఎక్కడ ఆకలి కేకలు వినిపించినా అక్కడ ప్రత్యక్షమై అనాథ, అభాగ్యులకు అమ్మలా నిలుస్తూ, ఆదివాసీ, గిరిజనలకు అండగా నిలుస్తున్న తస్లీమా అక్క సేవలు మరువలేనివి వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వందన, సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ సభ్యులు, తస్లీమా అక్క అభిమాన సైన్యం సభ్యులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



మానవతా మూర్తి సబ్ రిజిస్ట్రార్ తస్లీమా

- ఘనంగా సబ్ రిజిస్ట్రార్ తస్లీమా జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - ములుగు

మానవత్వమే అభిమతంగా, అభాగ్యులకు ఆసరాగా, మరో తరం మదర్ థెరిస్సాగా, మానవతా మూర్తిగా సబ్ రిజిస్ట్రార్ తస్లీమా నిలుస్తున్నారని సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్, తస్లీమా అక్క అభిమాన సైన్యం సభ్యులు అన్నారు. మంగళవారం సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ పుట్టిన రోజు సందర్భంగా తస్లీమా అభిమానుల కోలా హాలంలో ఘనంగా నిర్వహించారు, ములుగు గట్టమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించి, ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు, అభిమానుల ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద ప్రజలకు సేవ చేస్తూ, బడుగు బలహీవర్గాల అభ్యున్నతికై సమాజ సేవ చేస్తున్న తస్లీమా అక్క సేవలు మనందరికీ ఆదర్శమని అన్నారు, ఈ కార్యక్రమంలో సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ %డ% ఫౌండేషన్ సభ్యులు, తస్లీమా అక్క అభిమాన సైన్యం సభ్యులు, తదితరులు ఉన్నారు.

పల్లెల్లో ఏరులై పారుతున్న గుడుంబా...

- పుట్టగొడుగుల్లా గుడుంబా స్థావరాలు
- నిబంధనలకు విరుద్ధంగా గుడుంబా విక్రయాలు
- పచ్చని సంసారాల్లో గుడుంబా చిచ్చు
- ఇమ్మడిగూడెంలో యూత్ ఆధ్వర్యంలో గుడుంబా ధ్వంసం





నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా సమ్మక్క- సారక్క తాడ్వాయి మండలంలో నల్లబెల్లం అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. సారాకు బానిసై జనం అటు జేబులను, ఇటు ఆరోగ్యాన్ని గుల్ల చేసుకుంటున్నారు. అధికారుల అమ్యామ్యాలతో సారా తయారీ మళ్లీ ఊపందు కుంటోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. 2014లో టీఆర్ఎస్ అధికారంలోకి రాగానే సారాను సంపూర్ణంగా నిర్మూలించేందుకు చర్యలు చేపట్టింది. దీనిపై ఆధార పడిన వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించింది. కొన్ని ప్రాంతాల్లో నల్లబెల్లం దొరక్క పోవడంతో చక్కెర వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది. మరికొన్ని చోట్ల మొలాసిస్‌తో నాటు సారా కాస్తున్నారు. కల్తీ సారాతో కొందరు ఆస్పత్రుల పాలవుతుంటే ఇంకొందరు ప్రాణాలు కోల్పోతున్నారు. ఎక్సైజ్‌శాఖ అధికారులు గుడంబ తయారీదారుల పై దాడులు జరుపుతున్న గ్రామాలలో గుడుంబా(కాయడం) తీయడం ఆపడం లేదు. ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నా గుడుంబా స్థావరాలపై నిఘా కొరవడటంతో గ్రామీణ ప్రాంతాలతో పాటు పొలాలు, చేన్లు, ఇండ్ల మధ్యనే కాపు సారాయిని కాస్తున్నారు. గుడుంబా తయారు చేసినా, రవాణా చేసినా, అమ్మకాలు చేపట్టినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సంబంధిత శాఖ అధికారులు జారీ చేసిన హెచ్చరికలను గుడుంబా తయారీదారులు, అమ్మకందారులు పెడచెవిన పెడు తున్నారు. దానికి తోడు అత్యాశతో గుడుంబా తయా రీలో స్పిరిట్, ద్రావణం, జీడిగింజల మిశ్రమం, యూరియా, నల్లచెక్క లాంటి ప్రమాదకర ఘాటు పదార్థాలను కలపడంతో ప్రజల ఆరోగ్యం చెడిపోవడమే కాకుండా ప్రాణప్రాయ స్థితిలోకి నెట్టి వేస్తున్నారు. గుడుంబాతో ప్రజల ప్రాణాలు గాల్లో కలిస పోతు న్నాయి. చిన్న వయస్సులోనే నాటుసారాకు బానిసై అనేక మంది మత్యువాత పడగా, చాలా మంది మహిళలు వితంతువులుగా మారిన తీరు కలిచివేస్తోంది. మస్తు డిమాండ్‌తో ప్రస్తుతం గుడుంబా వ్యాపారం మూడు పువ్వులు, ఆరుకాయలు అన్న చందంగా మారింది.

అధికారుల నిర్లక్ష్యం మూలంగా గుడుంబా ఏరులై పారుతుంది. గుడుంబా నిర్మూలల్లో భాగంగా గంగారం యూత్ ముందుకు వచ్చింది. అందులో భాగంగా మంగళవారం గంగారం గ్రామపంచాయతీ యూత్ సభ్యులు ఇమ్మడిగూడెం లంబాడి తండాలో ఇల్లు ఇల్లు చెక్ చేసి, లీటర్లకు లీటర్ల గుడుంబా డ్రమ్ములకు డ్రమ్ములు పానకం పట్టుకొని విధ్వంసం చేశారు. అధికారులు మాత్రం తూతూ మంత్రంగా గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి చట్ట పరమైన చర్యలు తీసుకోకుండానే, కేసులు పెట్టకుం డానే వదిలేస్తున్నారని వారు మండిపడ్డారు. సంబంధిత శాఖ ఉన్నత అధికారులు ఇప్పటికైనా మండలంలో ఏరులైపారుతున్న గుడుంబాను అరికట్టాలని కోరుకుంటున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపుల కంటే గుడుంబాకీ గిరాకీ బాగా పెరిగిందని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుడుంబా ను త్వరగా అరికట్టల నీ మహిళలు కూడా కోరుకుంటున్నారు.



ఈ వారం చివరి లోపు పనులు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ -ములుగు

కిచెన్ షేడ్స్ నిర్మాణం తుది దశ పనులు ఈ వారం చివరిలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని ములుగు మండలం లలో ఇంచర్ల గ్రామ శివారులో కిచెన్ షేడ్ నిర్మాణ పనులను ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లాకు వచ్చే పర్యాటకులకు మేడారం సమ్మక్క సారలమ్మ జాతర వచ్చే భక్తుల సౌకర్యార్థం జిల్లాలో కిచెన్ షేడ్స్ నిర్మాణాలను చేపట్టిందని అన్నారు. మేడారం మహా జాతర సమీపిస్తున్న నేపథ్యంలో కిచెన్ షెడ్ నిర్మాణం పూర్తి కావాలని జాతరకు విచ్చేసే భక్తులకు అందుబాటులో ఉండాలని అన్నారు. నిర్మాణం పనులు జనవరి ఏడవ తేదీ లోపు పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. కిచెన్ షెడ్ లో సేదతీరే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు ఉండే విధంగా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. అనంతరం గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామ పరిధిలో నిర్మిస్తున్న కిచెన్ షెడ్ పనులను జిల్లా కలెక్టర్ ఐటీడీఏ పీవో అంకిత్‌తో కలసి పరిశీలించారు. చివరి దశ పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని, జాతరకు వచ్చే భక్తులకు అందుబాటులోకి తీసుకొని రావాలని సంబంధిత, అధికారులను కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఈఈ హేమలత, సంబంధిత కాంట్రాక్టర్, తదితరులు పాల్గొన్నారు.



యుఎస్ కాన్సుల్ జనరల్ ఆఫ్ జెన్నిఫర్ లార్సన్‌ను కలిసిన రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హార్‌రావు/మహాదేవపూర్

యుఎస్ కాన్సల్ జనరల్ అప్ హైదరాబాద్ జెన్నిఫర్ లార్సన్ మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో భారత్ తో యుఎస్ కు సత్సంబంధాలను మరింతగా బలోపేతం చేయడానికీ తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని చర్చించినట్లుగా సమాచారం.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లిలో శ్రీ దూడల మల్లిఖార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణం కోసం గోపనపల్లి గ్రామ ఎంపీటీసీ సూర రమేష్-సరిత దంపతులు మంగళవారం 30,116 రూపాయలు విరాళంగా అందజేశారు. అలాగే బోయిని రాజాలు కుటుంబ సభ్యులు కీర్తి శేషులు బుచ్చమ్మ కుమారులు కృష్ణ, రవీందర్, క్రాంతిలు 20,016 రూపాయలు విరాళంగా ఇచ్చారు. కొంకపాక గ్రామానికి చెందిన నంగునూరి ప్రవీణ్ కుమార్ శర్మ దేవుడి విగ్రహాలు, అన్నదానం, స్వామి కళ్యాణం తదితర ఖర్చులు అందిస్తానని ఆలయ చైర్మన్ బెల్లం బాలరాజుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంజా మహేష్, ఉప



సర్పంచ్ సూర అశోక్, మాజీ సర్పంచ్ బెల్లం వీరాస్వామి పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమం కోసమే ప్రజా పాలన

నవతెలంగాణ-పర్వతగిరి



పేద ప్రజల సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండలాధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండలంలోని చౌటపల్లి, పెద్ద తండా, హట్య తండా, చింతనెక్కొండలల్లో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం లక్ష్యంగా ముఖ్యమంత్రి అహర్నిశలు పనిచేస్తున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ని ఆదర్శంగా తీసుకొని అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అధికారులకు సహకరించి అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరిగే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో తహశీల్దారు టి.వెంకటస్వామి,పెద్ద తండా ఉపసర్పంచ్ వీరన్న, మోహన్ నాయక్, రవీందర్, వెంకన్న, చౌటపల్లి ఎంపిటిసి మట్టపెల్లి లావణ్య, నాయకులు గడ్డం జనార్ధన్, సర్పంచ్ గటిక సుష్మ మహేష్,ఎంపీఓ పాక శ్రీనివాస్,రెవెన్యూ ఆర్ఐ.మంద భారతి,పంచాయతీ కార్యదర్శి సరిత స్థానిక నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

రేపు బీఆర్ఎస్ కార్యకర్తల సమీక్ష సమావేశం

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని కల్లెడ క్యాంప్ కార్యాలయంలో రేపు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్, ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి వెంకటేశ్వర్ రావు లు తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ హాజరు కానున్నారని చెప్పారు.మండలంలోని వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, అనుబంధ కమిటీలు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

జాతీయ స్థాయికి మోడల్ కళాశాల విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రం లోని మోడల్ స్కూల్/ కళాశాలకు చెందిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి వి.రాకేష్ ఇటీవల తొర్రూరులో జరిగిన సౌత్ జోన్ నేషనల్‌కు ఎంపిక కావడంతో మంగళవారం ప్రిన్సిపాల్ శ్రీదేవి కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

కొండ మురళిని కలిసిన ఆయుబ్

నవతెలంగాణ-కాశిబుగ్గ



మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు ను మంగళవారం కాంగ్రెస్ పార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన మైనార్టీ నాయకుడు మహమ్మద్ అయూబ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కొండ మురళికి ఆయుబ్ పూల బొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ

నవతెలంగాణ-ఆత్మకూరు

మంగళవారం ప్రజా పరిషత్‌లో నూతన సంత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్ మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, మీడియా మిత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ చేత న్ కుమార్ రెడ్డి అధికారులు పాల్గొన్నారు.



నిరుపేదలందరికీ సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే నాగరాజు

నవతెలంగాణ-హసన్‌పర్తి



అర్హులైన నిరుపేదలందరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. మండలంలోని నాగారం, సూదన్‌పల్లి గ్రామాలలో ప్రజాపాలన అభయహస్తం గ్యారంటీ స్కీముల దరఖాస్తు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసి వారికి అన్ని విధాలుగా ప్రజలకు సలహాలు సూచనలు ఇస్తూ దరఖాస్తులు స్వీకరించాలని ఆయన సూచించారు. ప్రజలందరూ ఆగం కావద్దన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవసరం అయితే ఇంకా కొన్ని రోజులు పెంచుకుందామని చెప్పినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామక్రిష్ణ, మండల వ్యవసాయాధికారి అడ్లూరి అనురాధ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహెందర్‌రెడ్డి, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాంనర్సింహారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్‌లు జోరుక పూల, శ్రీనివాస్‌రెడ్డి, మొంటె అరుణ్‌కుమార్, ఎంపీటీసీ గౌరు సుమతిరెడ్డి, మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



7న గీతాంజలి ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి నవోదయ టాలెంట్ టెస్టు-2024

నవతెలంగాణ-నర్సంపేట

ఈ నెల 7న గీతాంజలి గ్రూఫ్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి నవోదయ టాలెంట్ టెస్టు-2024ను నిర్వహిస్తున్నట్లు చైర్మన్ వేములపల్లి సుబ్బారావు తెలిపారు. మంగళవారం గీతాంజలి డీజీ స్కూల్‌లో ప్రిన్సిపల్ డీ.సౌజన్యారావు నవోదయ టాలెంట్ టెస్టు-2024 కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ప్రస్తుతం 5వ తరగతి చదువుతూ జవహర్ నవోదయ విద్యాలయ 6వ తరగతి ప్రవేశ పరీక్షకు సిద్ధపడుతున్న విద్యార్థులు ఈ టాలెంట్ టెస్టులో పాల్గొనవచ్చన్నారు. ప్రవేశ పరీక్ష పట్ల అవగాహన కల్పించడంతో పాటు భయోందళనలు తొలగించడానికి టాలెంట్ టెస్టు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. సాధారణ పరీక్ష సమయంలో విద్యార్థులు చేసే పొరపాట్లు సరిదిద్దుకోవడంతో పాటు నవోదయ ప్రవేశ పరీక్షలో సీటు సాధించడానికి దోహదపడుతుందన్నారు. విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని కోరారు. వరంగల్ రోడ్డులోని అయ్యప్ప దేవాలయం ఎదురుగా ఉన్న గీతాంజలి డీజీ స్కూల్‌లో నిర్వహించనున్న టాలెంట్ టెస్టులో ప్రతిభ కనపర్చిన 20 మంది టాపర్‌లలో ప్రథమ బహుమతి రూ.3వేలు, ద్వితీయ బహుమతి రూ.2వేలు, తృతీయ బహుమతి రూ.వెయ్యి చొప్పున నగదు బహుమతులను అందజేస్తామని చెప్పారు. బహుమతుల ప్రధానోత్సవానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని తెలిపారు. టాలెంట్ టెస్టులో హాజరు కానున్న విద్యార్థులు ఈ నెల 5వ తేదిలోపు రూ.100లు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్‌కై సెల్ నెంబర్ 7780121736, 7569729456, 9059259671 లకు కాల్ చేయాలని కోరారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. టాలెంట్ టెస్టు అనంతరం మధ్యాహ్నం విద్యార్థులు, తల్లిదండ్రులకు మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు.

రెండు రోజుల పాటు బావుపేట రైల్వే గేటు మూసివేత

నవతెలంగాణ-హసన్‌పర్తి

కరీంనగర్ జిల్లా ఎల్కతుర్తి మండలం బావుపేట రైల్వే గేటు రెండు రోజుల పాటు మూసివేస్తున్నట్లు సౌత్ సెంట్రల్ రైల్వే కాజీపేట సెక్షన్ ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలిపారు. బావుపేట గుండా కమలాపూర్ మార్గం వెళ్లే మార్గంలోని రైల్వే గేటు నెం.9 ఇ (బావుపేట గేటు) 4వ తేదీ నుంచి 5వ తేదీ వరకు రెండు రోజుల పాటు మూడవ లైన్ పనుల నిమిత్తం మూసివేస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికులు ప్రత్యామ్నయ మార్గాల గుండా తమ తమ గమ్యానికి చేరుకొని సౌత్ సెంట్రల్ రైల్వే శాఖ కాజీపేట వారికి సహకరించాలని సెక్షన్ ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలిపారు.

మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన వైస్ ఎంపీపీ శ్రావ్య భరత్

నవతెలంగాణ-గీసుగొండ



తెలంగాణ రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మురళీధర్ రావులను హైదరాబాదులోని తన స్వగృహంలో కలిసి పుష్పగుచ్చం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గీసుకొండ వైసిపి రడం శ్రావ్య భరత్ వీరి వెంట ఎంపిటిసి వీరారావు, కాయిత బిక్షపతి, దండెం సుమన్, రౌతు యుగేందర్, సర్పంచ్ గాజర్ల గోపి, 16వడివిజన్ నాయకుడు గోదాసిచిన్న, వీరేశం, 32వ డివిజన్ నాయకులు సింగరి రాజు,15వ డివిజన్ నాయకులు ఎల్లగొండ ప్రవీణ్, బోనాల అశోక్,శ్రీనివాస్ రెడ్డి, దర్శనాల రాజు,జై,గాజర్ల రవి,పేర్ల శ్రావణ్,విజయ్,కొత్తగట్టు రాజు బాసాని సుధాకర్ రెడ్డి ఉన్నారు.

వరంగల్ జిల్లా కలెక్టర్‌ను కలసిన తహసీల్దార్‌లు

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళ వారం వరంగల్ జిల్లా కలెక్టర్‌ను తెలంగాణ తహసిల్దార్ అసోసియేషన్ నాయకుల అధ్వర్యంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్ నాయకులు రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెం ట్లు మహమ్మద్ ఇక్బాల్ అహ్మద్, బండి నాగేశ్వరరావు, రాజేష్ గౌడ్, శ్రీనివాస్, ఫణికుమార్, తదితరు లు పాల్గొన్నారు.

ఎంజీఎంలో రోగులకు దుప్పట్ల పంపిణీ

నవతెలంగాణ-మట్టెవాడ



వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో మాజీ ఎంపీటీసీ చింత ప్రకాష్ ఆధ్వర్యంలో రోగులకు దుప్పట్లను మంగళవారం పంపిణీ చేశారు. ఎంజీఎం సూపరిడెంట్ వి చంద్రశేఖర్ చేతుల మీదుగా వార్డులలో రోగులకు అందజేశారు. ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి 38వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ చింత ప్రకాష్ మాట్లాడుతూ ప్రజాసేవే లక్ష్యంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న ఎన్నారై ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి చింత ప్రవీణ్ పేద బలహీన ప్రజల కోసం నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని తన సేవా కార్యక్రమంలో భాగంగా నేడు ఆసుపత్రిలో రోగులకు దుప్పట్ల పంపిణీ నిర్వహించాలన్నారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని ప్రజాసమస్యలు తీర్చాలని ఆయన సేవలు వరంగల్ ప్రజలకు ఎంత అవసరం ఉందన్నారు. వరంగల్ ప్రజలకు సేవ కార్యక్రమాల నిర్వహిస్తున్న చింత ప్రవీణ్ ఉందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవీందర్, గాద నవీన్, గాద ప్రవీణ్, మంద సతీష్, ఈదుల ప్రమోద్, మండల శ్రవణ్, కన్నాల రవికుమార్, పాలకుర్తి పవన్, కలకొట్ల రాజశేఖర్, ఎంజీఎం స్టాఫ్, ఎండి, ఆర్ఎంవోలు హెడ్ నర్సులు పాల్గొన్నారు.

రెండు టిప్పర్ లారీల పట్టివేత - కేసు నమోదు

నవతెలంగాణ-దామెర

దామెర పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొరం మట్టి తరలిస్తే చర్యలు తప్పవని దామెర ఎస్సై కొంక అశోక్ హెచ్చరించారు .మంగళవారం సాయంత్రం ఒగ్లాపూర్ లోని సైలని బాబా దర్గా వద్ద వాహనాలు తనకి నిర్వహిస్తుండగా పసరుగొండ శివారులోని ఒక క్రషర్ నుండి రెండు లారీల నిండా మొరాన్ని తరలిస్తుండగా వాటిని పట్టుకొని విచారించగా హనుమకొండకి తరలిస్తున్నట్లు తెలిపారు. వాటి యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆశోక్ తెలిపారు.